


# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 229 | పేజీలు 14 | వేల 4/- | బుధవారం 6 ఆగస్టు 2025




# చిన్న ఆసరా.. పెద్ద అండ



చేనేత రంగాన్ని పునఃప్రజ్వలింపజేసే దిశగా, సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీ భారం రాష్ట్రమే భరిస్తూ, ఉచిత విద్యుత్, త్రిఫ్ట్ ఫండ్ వంటి సహాయాలతో నేతన్నలకు కొత్త ఆశాజ్యోతి నింపే 'అసాధారణ' చేయూతను అందించింది.

- జీరో పావర్టీకి తొలి అడుగు
- పీ4 ద్వారా భాగస్వామ్య సంక్షేమం
- స్వచ్ఛంద మార్గదర్శులతో సామాజిక బాధ్యతకు రూపం
- పేదరిక నిర్మూలనకు ప్రజలే మార్గదర్శులు
- బంగారు కుటుంబాలకు మెరుగైన జీవితం కోసం పీ4 దిశానిర్దేశం
- హేమలత ఉదాహరణ - మార్పుకు మార్గదర్శిగా నిలిచిన శ్రమజీవి
- 2029 నాటికి పేదల కోసం నిఖార్సైన లక్ష్యం: సీఎం చంద్రబాబు
- ఆగస్టు 19 నుంచి పీ4 కార్యాచరణ ప్రారంభం
- ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తల సహకారం కోరిన సీఎం
- పీ4తో సంక్షేమం + సహకారం = సామూహిక అభివృద్ధి
- ప్రతి చిన్న సహాయం... ఒక పెద్ద మార్పుకు నాంది



## 2025 హజ్ యాత్ర విజయవంతం

- సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

- హజ్ యాత్రలో 1,618 మంది యాత్రికుల సురక్షిత యాత్ర
- హజ్ హౌస్ నిర్మాణానికి స్థల కేటాయించాలని సీఎంకు వినతి
- ముస్లిం సమాజం తరపున హజ్ కమిటీ కృతజ్ఞతలు
- హైదరాబాద్ నుంచి వెళ్లిన 72 మంది యాత్రికులకు కూడా సాయం ఇవ్వాలని విజ్ఞప్తి
- భవిష్యత్తులో విజయవాడ నుంచే హజ్ యాత్రకు ప్రోత్సాహం అవసరం
- ఏపీ కమిటీ చైర్మన్ హసన్ భాషా



## చేనేతకు చేయూత

### సీఎం చొరవతో కీలక నిర్ణయాలు

చేనేత కళ్లలో ఆశ... మగ్గాల గుండెల్లో శ్వాస పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చేనేత రంగానికి జీవనవేళగా మారనున్నాయి. హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీ భారం రాష్ట్రమే భరిస్తూ, ఉచిత విద్యుత్, త్రిఫ్ట్ ఫండ్ వంటి చారిత్రాత్మక పథకాలతో సీఎం చంద్రబాబు నేతన్నల పట్ల ప్రభుత్వం గల కట్టుబాటును చాటారు. జాతీయ చేనేత దినోత్సవం నుంచి అమల్లోకి రానున్న ఈ చర్యలు చేనేతకు నూతన ఊపునిస్తాయి, నేతన్నకు నమ్మకాన్ని ఇస్తాయి.

- హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీ భారం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది
- మగ్గాలకు 200, పవర్‌లూమ్స్‌కి 500 యూనిట్ల ఉచిత విద్యుత్
- నేతన్నల కోసం రూ.5 కోట్ల త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు
- జాతీయ చేనేత దినోత్సవం నుంచి అమలు ప్రారంభం
- ఓడిపోతున్న రంగానికి ఊపిరి పీల్చే చర్యలు: సీఎం చంద్రబాబు
- ఓ జిల్లా - ఓ ఉత్పత్తి కింద ఏపీకి జాతీయ అవార్డు
- నేతన్నల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసిన సీఎం



## రాఘవేంద్రస్వామి సప్తరాత్రోత్సవాలకు సీఎం ఆహ్వానం

- 8 నుంచి 14 వరకు కర్నూలులో ఉత్సవాలు
- మఠాధికారులు సీఎం నివాసంలో ఆహ్వానపత్రం అందజేశారు

## మూడేళ్లలో అమరావతి పూర్తిచేస్తాం

- మంత్రి నారాయణ ధీమా

## త్వరలోనే కొత్త అక్రిడేషన్ కార్డులు

- సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

## గ్రీన్ వర్క్‌ఫోర్స్‌కు కేంద్రబిందువుగా ఏపీ

- నోవాటెల్‌లో దేశపు అతిపెద్ద రెన్యూబల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్
- మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు
- 250పైగా పరిశ్రమల ప్రతినిధుల భాగస్వామ్యం
- వేలాది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ శిక్షణ
- గ్లోబల్ క్లీన్ ఎనర్జీ టాలెంట్ హబ్‌గా ఏపీ లక్ష్యం






# చిన్న ఆసరా... పెద్ద అండ

- జీరో పావర్టీకి తొలి అడుగు
- పీ4 ద్వారా భాగస్వామ్య సంక్షేమం
- స్వచ్ఛంద మార్గదర్శులతో సామాజిక బాధ్యతకు రూపం
- పేదరిక నిర్మూలనకు ప్రజలే మార్గదర్శులు
- బంగారు కుటుంబాలకు మెరుగైన జీవితం కోసం పీ4 దిశానిర్దేశం
- హేమలత ఉదాహరణ - మార్పుకు మార్గదర్శిగా నిలిచిన శ్రమజీవి
- 2029 నాటికి పేదల కోసం నిఖార్సైన లక్ష్యం: సీఎం చంద్రబాబు
- ఆగస్టు 19 నుంచి పీ4 కార్యాచరణ ప్రారంభం
- ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తల సహకారం కోరిన సీఎం
- పీ4తో సంక్షేమం + సహకారం = సామూహిక అభివృద్ధి
- ప్రతి చిన్న సహాయం... ఒక పెద్ద మార్పుకు నాంది

**అమరావతి, ఆగస్టు 5(ఎల్లో సింగం):** పేదరిక నిర్మూలనకు చేపడుతున్న జీరో పావర్టీ–పీ4 లక్ష్యం 2029 నాటికి సాకారం అవుతుందని.. ఇదే మొదటి అడుగు అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మంగళవారం సచివాలయంలో పీ4పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష




నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు సీఎస్ విజయానంద్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పీ4 ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు హాజరయ్యారు. సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం. సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశం.

మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది. ఆ స్ఫూర్తితోనే అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పారిశుధ్య కార్మికురాలు పల్లెకుంట హేమలత మార్గదర్శిగా మారి ఓ వృద్ధురాలిని ఆదుకుంటున్నారు. స్పందించే మనస్సు ఉంటే... పేదల్ని ఆదుకునేందుకు మానవత్వం చూపుతూ ముందుకు వస్తారు. డబ్బుతో పాటు.. సాయం చేసే వారు కూడా మార్గదర్శులే. బంగారు కుటంబాలకు కావాల్సింది ఎమోషనల్ బాండింగ్, చేయూత మాత్రమే. సీఎస్సార్ నిధులతో బిల్ గేట్స్, వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటుంబాలను ఆదుకోవటమే లక్ష్యంగా పీ4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## మార్గదర్శుల ఎంపిక స్వచ్ఛందమే

"బంగారు కుటుంబాలను ఆదుకోవటంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటరీగానే జరుగుతోంది. ఎక్కడా ఎవరిపైనా బలవంతం లేదు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదు. ఎవరినీ బలవంతం చేయొద్దు. మానవత్వం ఉండే వారే ఇందులో చేరతారు. మంచి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొందరు రాక్షసుల తరహాలో వ్యవహరిస్తారు. ప్రజల మనస్సుల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారు. గతంలో జన్మభూమి, శ్రమదానం, నీరు–మీరు ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. నేను ఇలాంటివి పట్టించుకోను. కొందరికి ఆర్థిక వనరులు ఉన్నా పేదల్ని ఆదుకోవడానికి మనస్సు రాదు. కొందరికి మనస్సు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. ఇలాంటి వారిని గుర్తించండి.. పీ4 వేదిక ఉందని చెప్పండి. ఆర్థిక అసమానతలు మరింతగా తగ్గాలి. ఇవి పెరిగితే సమాజానికి మంచిది కాదు. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే రేపు మార్గదర్శి కావచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు అదనపు సాయం పీ4 ద్వారా అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనను రేకెత్తించండి." అని సీఎం సూచించారు.

## ఉద్యమస్ఫూర్తిగా పీ4

"ఇప్పటి వరకూ 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తి అయింది. 1,03,938 మంది మార్గదర్శులను గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల బంగారు కుటుంబాలకున్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదు చేసి ఏఐతో విశ్లేషించాం. 31 శాతం మంది ఉద్యోగ అవకాశాలు కల్పిచాలని, 22 శాతం మంది వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతం మంది తమ చిన్నచిన్న వ్యాపారాలను మరింత పెంచుకోడానికి అవకాశాలు కల్పించాలి. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవటంతో పాటు గ్రామాలు, మండలాల వారీగా దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు. అలాగే ఫండ్ ఏ నీడ్ అనే అంశాన్ని కూడా పీ4 కార్యక్రమంలో పెట్టాం. ఈ కార్యక్రమం అమలును ప్రతీ మూడు నెలలకు ఓ మారు సమీక్షించుకుంటాం. ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ కార్యక్రమంలో వాలంటరీగా పాల్గొనవచ్చు. ప్రస్తుతం నేను కూడా మార్గదర్శిగా పేరు నమోదు చేయించుకుని 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. ఆ కుటుంబాల సంక్షేమం కోసం ప్రణాళికాబద్ధంగా వెళ్తాం. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఉత్తరాఖండ్ వరదల సమయంలో ప్రతిపక్షంలో ఉన్నా తెలుగు ప్రజల్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చాం. బాధితుల్ని తీసుకువచ్చేందుకు ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేశాం. వారిని ఇళ్లకు చేర్చేందుకు బస్సులు ఏర్పాటు చేశాం. కర్నూలును వరదలు ముంచెత్తిన సమయంలో పిలుపు ఇవ్వగానే లక్షల మందిని ఆదుకున్నారు. మార్గదర్శుల్లో స్ఫూర్తే బంగారు కుటుంబాలకు ఆసరా" అని ముఖ్యమంత్రి అన్నారు.

# సీఎం స్ఫూర్తితో.. మార్గదర్శులుగా ప్రజాప్రతినిధులు

- బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న జీవీ, బొలిశెట్టి
- పీ4పై వీడియో కాన్ఫరెన్స్‌లో కీలక ప్రకటన
- విద్యార్థులకు సహాయం చేస్తానన్న మంత్రి పార్ధసారధి
- పీ4 కార్యక్రమాన్ని అభినందించిన సీఎం
- ఇంకా పలువురు ముందుకు రావాలన్న సీఎం పిలుపు

**అమరావతి, ఆగస్టు 5(ఎల్లో సింగం):** ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో బంగారు ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ఇద్దరు ప్రజా ప్రతినిధులు ముందుకొచ్చారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వినుకొండలోని ఎస్టీ వర్గాలకు చెందిన 100 కుటుంబాలను దత్తత తీసుకుంటానని సీఎంకు తెలిపారు. తాను నిర్వహిస్తున్న శివశక్తి ఫౌండేషన్ తరపున వారి అభ్యుద్ధికి కృషి చేస్తానని చీఫ్ విప్ చెప్పారు. అలాగే తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కూడా తన నియోజకవర్గంలో వంద పేద కుటుంబాలను దత్తత తీసుకుంటామని సీఎంకు వివరించారు. పీ4పై ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న వీరిద్దరూ ఈ ప్రకటన చేశారు. పీ4 కార్యక్రమం స్ఫూర్తితో పాఠశాలలు, ట్రిబుల్ ఐటీ వంటివాటిల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించేలా కార్యక్రమాలు చేపడుతోన్నట్టు మంత్రి కొలుసు పార్ధసారధి సీఎంకు చెప్పారు. బడుగు వర్గాల్లోని పేదలకు, ప్రతిభ కనబరిచే వారికి ఆర్థిక సాయం అందిస్తానని మంత్రి తెలిపారు. పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావడానికి ముందుకొచ్చిన వీరికి సీఎం అభినందనలు తెలియచేశారు. మరింత మంది ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.




## థాయ్ కాన్సులేట్‌తో సీఎం చంద్రబాబు భేటీ

- పెట్టుబడుల అవకాశాలపై పరస్పర చర్చ
- ఏపీ అభివృద్ధిలో థాయ్ భాగస్వామ్యంపై చర్చలు
- చెన్నై థాయ్ కాన్సులేట్ ప్రతినిధులతో అమరావతిలో సమావేశం
- సహకార మార్గాలపై సీఎం చంద్రబాబు ప్రతిపాదనలు
- గ్లోబల్ కనెక్షన్లతో రాష్ట్రానికి పెట్టుబడుల పోటు
- వాణిజ్యం, పారిశ్రామిక సహకారం కోసం తొలి అడుగు
- ఎక్స్ వేదికపై భేటీ వివరాలు వెల్లడి చేసిన సీఎం
- అమరావతికి అంతర్జాతీయ ఆకర్షణ పెరుగుతోందన్న సంకేతం
- ఏపీకి పెట్టుబడుల ఆహ్వానం - చంద్రబాబు దౌత్యాత్మక చొరవ
- ఇన్వెస్ట్‌మెంట్ పార్కులకు అవకాశం ఉందని కాన్సులేట్ స్పందన

**అమరావతి, ఆగస్టు 5(ఎల్లో సింగం):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం అమరావతిలో రాయల్ థాయ్ కాన్సులేట్ జనరల్ రాచా అరిబార్గ్ నేతృత్వంలోని చెన్నైలోని రాయల్ థాయ్ కాన్సులేట్ ప్రతినిధుల బృందంతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి పెట్టుబడుల అవకాశాలను పెంపొందించుకునే, మరింత సహకారం అందించే మార్గాలను గురించి చర్చించగా, రెండు పక్షాల ఇబ్బందులు, అవకాశాలపై అవగాహన పెరిగింది.

ముఖ్యమంత్రి ఈ సమావేశాన్ని ఎక్స్ వేదికపై పోస్టు చేస్తూ, "రాయల్ థాయ్ కాన్సులేట్ జనరల్ ప్రతినిధులతో పెట్టుబడుల అవకాశాలపై సమగ్రమైన చర్చ జరిపాం. ఆంధ్రప్రదేశ్‌కు మరింత సహకారం అందించేందుకు వీలైన ప్రతి దిశలో ప్రయత్నిస్తాం" అని పేర్కొన్నారు.

ఈ భేటీ ద్వారా ఆంధ్రప్రదేశ్ మరియు థాయ్‌లాండ్ మధ్య వ్యాపార, పారిశ్రామిక సంబంధాలు మరింత బలోపేతం కావాలని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తోంది. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి తగిన వాతావరణాన్ని సృష్టించేందుకు అటు-ఇటు పక్షాలు సంభాషించారు.



## రాఘవేంద్రస్వామి సప్తరాత్రోత్సవాలకు సీఎం ఆహ్వానం

- 8 నుంచి 14 వరకు కర్నూలులో ఉత్సవాలు
- మఠాధికారులు సీఎం నివాసంలో ఆహ్వానపత్రం అందజేశారు

**అమరావతి, ఆగస్టు 6(ఎల్లో సింగం):** కర్నూలు జిల్లా మంత్రాలయంలో ఆగస్టు 8 నుండి 14 వరకు రాఘవేంద్రస్వామి సప్తరాత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మఠాధికారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆహ్వానించడానికి ఆయన నివాసంలో మంగళవారం వెళ్లి ఆహ్వానపత్రం అందజేశారు. రాఘవేంద్ర స్వామి మఠం సహాయ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి, సూపరింటెండెంట్ అనంతపురాణిక్ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకొని సప్తరాత్రోత్సవాలకు హాజరుకావాలని కోరారు. ముఖ్యమంత్రికి రాఘవేంద్ర స్వామి జ్ఞాపకాలు, ఫలమంత్ర అక్షింతలు కూడా అందజేశారు.

అలాగే, మంత్రి పయ్యావుల కేశవ్, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు తదితరులకు కూడా ఆహ్వాన పత్రాలు అందజేసి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. రాఘవేంద్రస్వామి సప్తరాత్రోత్సవాలు సాంప్రదాయ వేడుకలతో జరుపుకుంటూ, భక్తులకూ, ప్రజలకూ ఆధ్యాత్మిక పండుగగా మారనున్నాయి.

# చేనేతకు చేయూత

### - సీఎం చొరవతో కీలక నిర్ణయాలు




- హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీ భారం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది
- మగ్గాలకు 200, పవర్‌లూమ్స్‌కి 500 యూనిట్ల ఉచిత విద్యుత్
- నేతన్నల కోసం రూ.5 కోట్ల థ్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు
- జాతీయ చేనేత దినోత్సవం నుంచి అమలు ప్రారంభం
- ఓడిపోతున్న రంగానికి ఊపిరి పీల్చే చర్యలు: సీఎం చంద్రబాబు
- ఓ జిల్లా - ఓ ఉత్పత్తి కింద ఏపీకి జాతీయ అవార్డు
- నేతన్నల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసిన సీఎం

**అమరావతి, ఆగస్టు 5(ఎల్లో సింగం):** చేనేత రంగానికి ఊతమిచ్చేలా... నేతన్నలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. మంగళవారం చేనేత శాఖపై రాష్ట్ర సచివాలయంలో సీఎం సమీక్షించారు. చేనేత కార్మికులను ఏ విధంగా ఆదుకోవాలనే అంశంపై చర్చించారు. వ్యవసాయం తర్వాత చేనేతే అత్యంత కీలకమైన రంగంగా ఉందని.. దీని మీద ఆధారపడిన వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ఈ మేరకు ఇటీవల జమ్మలమడుగు పర్యటనలో ఓ చేనేత కుటుంబ సభ్యులతో మాట్లాడిన సమయంలో తన దృష్టికి వచ్చిన అంశాలను సమీక్షలో చంద్రబాబు ప్రస్తావించారు.

మగ్గాలకు 200 యూనిట్లు.. అలాగే పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందివ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఈ సమీక్షలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించేందుకు సిద్ధమైంది. చేనేత వస్త్రాలపై విధిస్తున్న జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి చెల్లించనుంది. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేలా ఈ సమీక్షలో సీఎం నిర్ణయం తీసుకున్నారు. దీని వల్ల చేనేత రంగం పుంజుకుంటుందని... తక్కువ ధరల్లో చేనేత వస్త్రాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు వివరించారు. దీని వల్ల చేనేత వస్త్రాలకు విక్రయాలు పెరిగి నేతన్నలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. చేనేత కార్మికుల కోసం రూ. 5 కోట్లతో థ్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఈ నెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం నుంచి ఈ నిర్ణయాలను అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో చేనేత శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏపీకి చెందిన చేనేత ఉత్పత్తులకు 10 జాతీయ అవార్డులు వచ్చాయి...వన్ డిస్ట్రిక్..వన్ ప్రొడక్ట్ విభాగంలోనూ మొదటిసారి అవార్డు దక్కించుకుంది. ఈ అవార్డులను సమీక్షకు ముందు సీఎం చంద్రబాబుకు అధికారులు చూపించారు.

# 2025 హజ్ యాత్ర విజయవంతం

### - సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

- 2025 హజ్ యాత్రలో 1,618 మంది యాత్రికుల సురక్షిత యాత్ర
- హజ్ హౌస్ నిర్మాణానికి స్థల కేటాయించాలని సీఎంకు వినతి
- ముస్లిం సమాజం తరపున హజ్ కమిటీ కృతజ్ఞతలు
- హైదరాబాద్ పాయింట్ నుంచి వెళ్లిన 72 మంది యాత్రికులకు కూడా సాయం ఇవ్వాలని విజ్ఞప్తి
- భవిష్యత్తులో విజయవాడ నుంచే హజ్ యాత్రకు ప్రోత్సాహం అవసరం
- ఏపీ కమిటీ చైర్మన్ హసన్ భాషా

**అమరావతి, ఆగస్టు 5(ఎల్లో సింగం):** 2025 హజ్ యాత్ర విజయవంతంగా పూర్తయ్యిన నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ముస్లిం సమాజం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా ఏపీ హజ్ కమిటీ ఛైర్మన్ షేక్ హసన్ భాషా నేతృత్వంలోని ప్రతినిధులు సోమవారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్‌ను మళ్లీ కేటాయించడంపై సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే, హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించాలన్న అభ్యర్థనను వినతిపత్రంలో పేర్కొన్నారు.

2025 హజ్ యాత్రలో రాష్ట్రం నుంచి 1,618 మంది యాత్రికులు పుణ్యయాత్రను సురక్షితంగా, సంతృప్తికరంగా పూర్తి చేశారు. గతంలో హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి వెళ్లిన 72 మంది యాత్రికులకూ ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు.

మరియు, భవిష్యత్తులో మరిన్ని యాత్రికులు విజయవాడ నుంచే ప్రయాణించేందుకు ప్రోత్సాహం కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విజయవాడ లేదా గుంటూరు పరిసర ప్రాంతాల్లో 5-6 ఎకరాల స్థలాన్ని శాశ్వత హజ్ హౌస్ నిర్మాణానికి కేటాయించాలని సీఎంకు హజ్ కమిటీ విజ్ఞప్తి చేసింది.





# గ్రీన్ వర్క్‌ఫోర్స్‌కు కేంద్రబిందువుగా ఏపీ

- విజయవాడ కేంద్రంగా నేడు దేశంలోనే అతిపెద్ద రెన్యూబల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్
- ముఖ్య అతిథిగా పాల్గొననున్నా మంత్రి నారా లోకేష్
- 250పైగా పరిశ్రమల ప్రతినిధుల భాగస్వామ్యం
- వేలాది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ శిక్షణ



**అమరావతి, ఆగష్టు 5(ఎల్లో సింగం) :**

గ్రీన్ వర్క్ ఫోర్స్ విప్లవానికి కేంద్ర బిందువుగా మారేందుకు రాష్ట్రం శరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు రేపు విజయవాడ నోవాటెల్ హెూటల్ లో దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్ ను చేపడుతోంది. దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ ను శక్తివంతం చేయడంతో పాటు సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఏపీ అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ఈ డ్రైవ్ ను నిర్వహించడం జరుగుతోంది. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో 250కి పైగా పరిశ్రమల ప్రతినిధులు, ముఖ్యమైన అభివృద్ధి భాగస్వాములు హాజరుకానున్నారు. భారతదేశం 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్య లక్ష్యాన్ని సాధించేందుకు వేగంగా అడుగులు వేస్తుండగా.. ఆంధ్రప్రదేశ్ ఈ గ్రీన్ వర్క్‌ఫోర్స్ విప్లవానికి కేంద్రబిందువుగా మారనుంది. భారతదేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ క్లీన్ ఎనర్జీ ఆర్థిక వ్యవస్థకు మానవ వనరుల కేంద్రంగా ఎదగనుంది.

**వేలాది మంది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో నైపుణ్య శిక్షణ**

పునరుత్పాదక ఇంధన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో తయారీ నుంచి ఇన్‌స్టలేషన్, ఆపరేషన్స్, నిర్వహణ వరకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. ఇది కేవలం నైపుణ్య శిక్షణ కార్యక్రమం మాత్రమే మాత్రమే కాకుండా క్లీన్ ఎనర్జీ, వాతావరణ మార్పులకు తగ్గ నైపుణ్యాల అభివృద్ధికి, పరిశ్రమల వృద్ధికి దోహదపడే విధంగా రూపొందించడం జరిగింది. 2030కి 160 గిగావాట్ల సోలార్ మరియు విండ్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని కార్యాచరణ రూపొందించారు.

ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలో మాత్రమే కాకుండా గ్లోబల్ టాలెంట్ ఎగుమతిదారుగా కూడా నిలవనుంది. ఈ సమావేశంలో మూడు హై-ఇంపాక్ట్ ప్యానెల్ డిస్కషన్స్ నిర్వహించనున్నారు. సోలార్, విండ్ పరిశ్రమల దిగ్గజాలు.. పాలసీ మేకర్లు, శిక్షణ సంస్థలతో కలిసి డిమాండ్ ఆధారిత, పరిశ్రమల అవసరాలకు తగ్గ వర్క్ ఫోర్స్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్ రూపొందించనున్నారు. అదనంగా ప్రైవేట్ సెక్టార్ గ్రీన్ స్కిల్లింగ్ టాస్క్‌ఫోర్స్‌ను కూడా ప్రారంభించనున్నారు.

ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 16 వరకు కాణిపాకంలో

## శ్రీ వరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాలు

- భక్తుల రాకకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు
- వినాయక చవితి, రథోత్సవం, తెప్పోత్సవం ప్రత్యేక ఆకర్షణలు
- భద్రత, పరిశుభ్రత, వైద్యం, ట్రాఫిక్: పటిష్ట చర్యలు
- భక్తుల సంతృప్తే మా లక్ష్యం: జిల్లా కలెక్టర్



**కాణిపాకం, ఆగష్టు 6(ఎల్లో సింగం):**

చిత్తూరు జిల్లా కాణిపాకలో ప్రసిద్ధి గాంచిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ సంవత్సరం ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 16 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన, అన్ని సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో పూతలపట్టు ఎమ్మెల్యే కె. మురళీమోహన్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, ఆలయ ఈవో పెంచల కిషోర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

**ప్రధాన ఏర్పాట్లు:**

వినాయక చవితి (ఆగస్టు 27), రథోత్సవం (సెప్టెంబర్ 3), పుష్ప పల్లకి (సెప్టెంబర్ 13), తెప్పోత్సవం (సెప్టెంబర్ 16) నాడు భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని అధికారులు తెలిపారు.

భద్రతా పరంగా ప్రత్యేక డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ బలగాలు, హెూంగార్డులు, సీసీ కెమెరాలు, డ్రోన్లు, కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నారు.

భక్తుల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లు, శుద్ధమైన త్రాగునీరు, వైద్య శిబిరాలు, అంబులెన్సులు, ఇతర ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయి.

రాత్రి 8 గంటల తరువాత మద్యం విక్రయాలపై నిషేధం, ఆలయ పరిసరాల్లో మద్యపానం పూర్తిగా నిషిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రద్దీ అదుపులో ఉండేందుకు క్యూలైన్లు, పార్కింగ్ స్థలాలు, సూచిక బోర్డులు, హెచ్చరికల కోసం మైక్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ.. "నభూతో నభవిష్యతి" అన్నట్లు ఈ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో పనులు జరుగుతున్నాయని చెప్పారు. గత అనుభవాలను పరిగణనలోకి తీసుకొని ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. లక్షలాదిగా భక్తులు కాణిపాకం వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని, సౌకర్యవంతమైన దర్శనం, పునీతమైన అనుభవం కలిగించేలా అధికారులు సన్నద్ధమవుతున్నారు.

## మూడేళ్లలో అమరావతి పూర్తిచేస్తాం

**- మంత్రి నారాయణ**

- వచ్చే మార్చి నాటికి ఉద్యోగుల కోసం 4 వేల ఇళ్లు సిద్ధం
- 2027లోగా కాలువలు, రిజర్వాయర్ల నిర్మాణం పూర్తికి టార్గెట్
- రాజధానిపై కుట్రలు వదలేరు, కానీ అభివృద్ధి ఆగదు - మంత్రి ఘాటైన వ్యాఖ్య
- సింగపూర్ - ఏపీ సంబంధాల పునరుద్ధరణకు సీఎం చంద్రబాబు పయనం



**అమరావతి, ఆగష్టు 5(ఎల్లో సింగం) :**

అమరావతి, ఆగస్టు 6:

ఎన్ని కుట్రలు జరిగినా అమరావతి రాజధాని నిర్మాణాన్ని వచ్చే మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొన్నాడ నారాయణ ప్రకటించారు. అమరావతిలో పునఃప్రారంభమైన నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, శాథమూరు రిజర్వాయర్, కొండవీటి వాగు, గ్రావిటీ కెనాల్, అనంతవరం పార్కులను పరిశీలించారు.

2014%-%19 మధ్య ప్రభుత్వం టెండర్లు పూర్తిచేసి ప్రారంభించిన పనులను, గత ప్రభుత్వ వ్యవధిలో మూలుగిపోయిన నిర్మాణాలను తిరిగి వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలో 2026 మార్చి నాటికి అధికారులు, ఉద్యోగుల కోసం 4,000 ఇళ్లు పూర్తిచేస్తామన్నారు. రోడ్లు, డ్రైనేజీ పనులు కూడా వేగంగా సాగుతున్నాయని చెప్పారు.

వర్షకాలం తర్వాత వేగంగా కాలువల పనులు

వర్షాల కారణంగా కొంతమేర నెమ్మదిగా సాగుతున్నా, 2027 అక్టోబర్ నాటికి కృష్ణాయపాలెం, నీరుకొండ తదితర రిజర్వాయర్లతో పాటు కాలువల పనులను పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్ కలిపి సుమారు 48 కిలోమీటర్ల పనులు జరుగుతున్నాయని వివరించారు.

900 మంది రైతులకు కౌలు నిధులు పెండింగ్‌లో

అమరావతిలో సుమారు 25 వేల రైతులకు కౌలు నిధులు జమ చేయాల్సి ఉండగా, ఇందులో 900 మందికి బ్యాంక్ అకౌంట్ లోపాలు, మరణాలు, భూ విక్రయాల వంటి కారణాలతో నిధులు జమ కాలేదని తెలిపారు. వీరికి పునఃసమీక్షతో నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.

అమరావతిపై కుట్రలు – ప్రజలు మోసపోవద్దు

"అమరావతిలో పనులు లేవంటూ కొంతమంది ప్రచారం చేస్తుండగా, నిజంగా ఏమి జరుగుతోందో వచ్చి చూసుకోవాలి," అని మంత్రి అన్నారు. బ్లూ-గ్రీన్ రాజధానిగా 30% పచ్చదనం కలిగిన నగరంగా నిర్మాణం కొనసాగుతుందన్నారు.

సింగపూర్ మళ్లీ మద్దతుతో ముందుకు

గత ప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వంపై దర్యాప్తు చేయడం వల్ల సంబంధాలు దెబ్బతిన్నాయని, తాజాగా సీఎం చంద్రబాబు సింగపూర్‌కి వెళ్లి సంబంధాలను పునరుద్ధరించారని తెలిపారు. త్వరలో సింగపూర్ నేషనల్ పార్క్స్ అథారిటీ సభ్యులు అమరావతికి వచ్చి సహకారం అందించనున్నారని వెల్లడించారు. "సింగపూర్‌కి చంద్రబాబు గారిపై పూర్తి నమ్మకం ఉంది" అని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## త్వరలోనే కొత్త అక్రిడేషన్ కార్డులు

**- సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

**విజయవాడ, ఆగస్టు 6:**

రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులకు త్వరలోనే కొత్త అక్రిడేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రకటించారు. దీనికి సంబంధించి అవసరమైన ప్రక్రియ ఇప్పటికే పూర్తైందని, రేపు జరగనున్న మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంబంధించి మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఏపీయూడబ్ల్యూజే పిలుపు మేరకు డిమాండ్స్ డే నిర్వహించబడింది. విజయవాడ క్యాంప్ కార్యాలయంలో మంత్రి పార్థసారథిని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఏచూరు శివ, ఇతర జర్నలిస్టు నేతలు కలసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "జర్నలిస్టుల సమస్యలపై మా ప్రభుత్వం పూర్తి సానుకూల దృక్పథంతో ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా దీనిపై బహుళ ఆసక్తి చూపుతున్నారు" అని తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన అక్రిడేషన్ కార్డుల గడువు పొడిగిస్తూ వస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం, కొత్త కార్డుల జారీపై చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

ఇతర డిమాండ్లు కూడా పరిష్కార దశలో

వినతిపత్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, విశ్రాంతి జర్నలిస్టులకు పెన్షన్ పథకం, ప్రమాద బీమా పునరుద్ధరణ, ఇతర పెండింగ్ సమస్యలపై కూడా పరిష్కారాన్ని కోరారు. మంత్రి పార్థసారథి దీనిపై సానుకూలంగా స్పందించి, "అన్ని సమస్యలపై తగిన నిర్ణయాలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు.

ఇక రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో జర్నలిస్టు సంఘాల నాయకులు పలువురు మంత్రులను కలసి వినతిపత్రాలు అందించారు. ఒంగోలు లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలవీరాంజనేయ స్వామి, అద్దంకి లో విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్, పాలకొల్లు లో పౌరుదల శాఖ మంత్రి రామానాయుడు, సచివాలయంలో కార్మిక శాఖ మంత్రి సుభాష్, రాజమండ్రి లో మంత్రి దుర్గేష్, విజయవాడలో మంత్రి సత్యకుమార్ లకు జర్నలిస్టులు వినతిపత్రాలు ఇచ్చారు.

100కి పైగా నియోజకవర్గాల్లో జర్నలిస్టుల మద్దతు

ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందని, 100కు పైగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో జర్నలిస్టులు పాల్గొన్నారని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి. సుబ్బారావు తెలిపారు. బుధవారం జరిగే మంత్రివర్గ సమావేశంలో ఈ అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్టు పలువురు మంత్రులు హామీ ఇచ్చారు.

# "చంద్రన్నా సుఖీభవ..."అంటూ కదంతొక్కిన రైతన్న

- మడకశిరలో 500 ట్రాక్టర్లతో రైతు కృతజ్ఞత ర్యాలీ....
- సంక్షోభంలోనూ...సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా చంద్రన్న పాలన....
- వైసీపీ ఐదేళ్ల పాలనలో దగా పడిన రైతన్నలు....
- అన్నదాత సుఖీభవ పథకంతో రైతుల్లో నూతనోత్సాహం, పండుగ వాతావరణం...
- రైతన్న కృతజ్ఞత ర్యాలీలో మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు వ్యాఖ్య.....



మడకశిర : ఎల్లో సింగం ప్రతినిధి

మడకశిరలో రైతన్నలు చంద్రన్నా... సుఖీభవ అంటూ కదం తొక్కారు. 500 ట్రాక్టర్లతో మడకశిర పట్టణంలో భారీ ఎత్తున కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. 2024 ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టి, రైతుల ఖాతాల్లో అన్నదాత-సుఖీభవ పథకం ద్వారా మొదటి విడతగా రూ.7వేలు ఠంచనుగా జమ చేయడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తిల ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలోని మెట్టుబండ ఆంజనేయస్వామి దేవస్థానం క్రాస్ వద్ద నుండి పావగడ రోడ్డులోని శివాలయం వరకు నేడు రైతుల కృతజ్ఞత ర్యాలీతో మడకశిర పట్టణం దద్దరిల్లింది. రైతుల పట్ల కూటమి ప్రభుత్వం చూపిస్తున్న ప్రత్యేక చొరవకు రైతులు తమదైన శైలిలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేయడంతో మడకశిర పట్టణంలో నేడు పండుగ జాతర వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మీడియాతో మాట్లాడుతూ.....

మడకశిర నియోజకవర్గంలో రైతులు పండుగ వాతావరణంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబుగారు ఇచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ నిధులు జమ చేశారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో రైతులు దగా పడ్డారు. మద్దతు ధర ఇవ్వలేదు, రైతులను ఆదుకోలేదు, ధరల స్థిరీకరణ నిధి రూ.3వేల కోట్ల ఏర్పాటు చేస్తామని చెప్పి మోసం చేసి రైతు ద్రోహి ప్రభుత్వంగా జగన్ ప్రభుత్వం నిలిచింది. చంద్రబాబుగారు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఖరీఫ్ ధాన్యం మద్దతు ధర కల్పిస్తూ దాదాపు 64లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించి 24గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లించిన ఘనత చంద్రబాబుగారిది. ఆక్వా, వరి, అరటి, మామిడి రైతులు ఇలా అన్ని వర్గాల రైతులను ఆదుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. అన్నదాత సుఖీభవ పథకం అమలు కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతుల్లో పండుగ వాతావరణం నెలకొంది. సూపర్ సిక్స్ పథకాలపై హేళన, అపహాస్యం చేసిన వైసీపీ నేతలు నేడు ముక్కుమీద వేలు వేసుకునే పరిస్థితిని కల్పించిన ఘనత చంద్రబాబుగారిది. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఆగష్టు 15న స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించబోతున్నారు. ఆగష్టు నెలలో టీడీపీకి సంక్షోభం ఉందని గతంలో చాలా విమర్శలు ఉండేవి...కానీ నేడు చంద్రబాబుగారు ఈ ఆగష్టు నెలను సంక్షేమంగా మార్చేశారు. ఈ నెలలో 1లక్ష మందికి కొత్త పెన్షన్లు మంజూరు చేశారు. అంతే కాకుండా అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు, త్వరలోనే ఆటో డ్రైవర్లకు శుభవార్త వంటి పథకాలతో రాష్ట్రాన్ని సంక్షేమాంధ్రప్రదేశ్ గా మలిచిన ఘనత చంద్రబాబుగారిది. రైతుల ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ట్రాక్టర్ మీద చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న ఏడాది కాలంలో ఏమేమి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేశారో వాటి వివరాలన్నింటినీ కటౌట్లుగా వేసి అంకెలు, సంఖ్యలు వేసి ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించాం. వీటిలో పోలవరం, అమరావతి, సోలార్ ప్రాజెక్టులు, కంపెనీలు, విమానాశ్రయాలు, పోర్టులు, జాతీయ రహదారులు, మత్స్యకారులకు అందించిన సంక్షేమం కింద ఎంత కేటాయించాం, ఎంత ఖర్చు చేశాం అని ప్రతి వివరాలతో ప్రజలకు అవగాహన కల్పించాం. గత ఐదేళ్లలో ఆర్థిక దోపిడీకి పాల్పడ్డారు. వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారు. స్కీముల పేరుతో స్కాములు చేశారు. కానీ నేడు చంద్రబాబుగారు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ గారి ఆధ్వర్యంలో గ్రామాల్లో పండుగ వాతావరణంలో ఈ యేడాది కాలంలో రూ.15కోట్లు నుండి రూ.25కోట్ల విలువ చేసే సీసీరోడ్లు నిర్మించాం. విద్యలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్ గారు, ముఖ్యమంత్రి చంద్రబాబుగారు. తల్లికి వందనం పథకంపై వైసీపీ నేతలు నీకు రూ.15వేలు.....నీకు రూ.15వేలు అన్నారు. కానీ నేడు చంద్రబాబుగారు, లోకేష్ గారు ఇంట్లో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటే అంతమందికి రూ.15వేలు చొప్పున ఇచ్చి తాము ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. మడకశిర నియోజకవర్గంలో గతంలో అమ్మఒడి పథకం ద్వారా రూ.3కోట్లు వస్తే.....తల్లికివందనం పథకం ద్వారా రూ.30కోట్లు వచ్చాయి. మూడురెట్లు సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అందించింది. పోలవరం నిర్మాణం, అమరావతి నిర్మాణంతో దూసుకున్న పోతున్న ఆంధ్రప్రదేశ్ నేడు నభూతో నభవిష్యతిః అనే విధంగా చంద్రబాబుగారి సారథ్యంలో అభివృద్ధి చెందుతోంది అని ఎం.ఎస్.రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్, జడ్పిటిసి సభ్యులు, మున్సిపల్ చైర్మన్ మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జులు, ప్రధాన కార్యదర్శులు, మాజీ ఎంపీపీలు , కౌన్సిలర్లు,సర్పంచులు మాజీ సర్పంచులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు కూటమి నాయకులు పెద్ద ఎత్తున అన్నదాతలు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో రబ్బర్ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## పి ఓ కట్ట సింహాచలం

మారేడుమిల్లి, ఆగస్టు 5 ఎల్లో సింగం ప్రతినిధి

ఏజెన్సీలో రబ్బర్ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. మంగళవారం మారేడుమిల్లి మండలం దేవరపల్లి గ్రామంలోని రబ్బర్ బోర్డ్ రబ్బర్ ప్రొసెసింగ్ యూనిట్ ప్రాంగణంలో రబ్బర్ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, కేరళ రాష్ట్రం కొట్టాయం రబ్బర్ బోర్డు కమిషనర్ సుజి, రబ్బర్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వసంత్ గేసన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని గిరిజనులు రబ్బర్ మొక్కలు వేసుకుని వారి ఆర్థిక స్థితిగతులు మార్చుకునే విధంగా రబ్బర్ బోర్డు సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. వచ్చే సంవత్సరం నుండి ఈ ఏరియాలోని రబ్బర్ నర్సరీ ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. రబ్బర్ రైతులు రబ్బర్ ప్రొసెసింగ్ రోలర్స్ కావాలని నా దృష్టికి తీసుకురావడం జరిగిందని రోలర్లు ఎక్కడ ఏర్పాటు చేయాలో కమిటీ ద్వారా గుర్తించి రబ్బర్ రోలర్స్ ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలోని రబ్బరు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఐటీడీఏ ద్వారా వివిధ రకాలైన సహాయక కార్యక్రమాలు ఏర్పాటు చేయుటకు మా వంతు కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రబ్బర్ బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వసంత గేసన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో ఈ ప్రాంతంలోనే రబ్బర్ ప్లాంటేషన్ ఉందని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలోనే రబ్బర్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. రబ్బర్ సొసైటీలు అభివృద్ధి చెందే విధంగా రబ్బర్ బోర్డు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని ఆయన అన్నారు. కేరళ నుండి ఈ ప్రాంతానికి ఒక్క రబ్బర్ మొక్క తీసుకురావాలంటే 102 రూపాయల నుండి 104 రూపాయలు ఖర్చవుతుందని అదేవిధంగా ఈ ప్రాంతంలోనే రబ్బర్ నర్సరీ ఏర్పాటు చేసిన యెడల ఒక మొక్కకు 40 రూపాయల నుండి 50 రూపాయలు ఖర్చవుతుందని ఆయన అన్నారు. ఈ ఖర్చులను మిగిలిన డబ్బులు రబ్బర్ రైతుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రబ్బరు రైతులకు రబ్బర్ పాలు ఏ విధంగా తీయాలో క్షుణ్ణంగా తెలుసుకునే విధంగా రైతులకు అవగాహనతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. మన దేశంలో 1947 సంవత్సరంలో ఏప్రిల్ నెలలో రబ్బర్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. 1955 సంవత్సరంలో పూర్తిస్థాయిలో రబ్బర్ బోర్డు గా నామకరణం చేయడం జరిగిందని ఆయన అన్నారు. రబ్బర్ బోర్డు ద్వారా రబ్బర్ సీట్లు తయారు చేసే విధంగా అనేకమంది సైంటిస్టులు పరిశోధనలు చేసి పనిచేయడం జరిగిందని ఆయన అన్నారు. ఒక్క సంవత్సరంలో ఇతర ప్రాంతాల నుండి 90 కోట్ల మెట్రిక్ టన్నుల రబ్బరు దిగుమతి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ రబ్బర్ రైతులు ఏడు సంవత్సరాల పాటు చిన్నపిల్లల వలె రబ్బరు మొక్కలు కాపాడుకున్న ఎడల సుమారు 40 సంవత్సరాలపాటు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని ఆయన అన్నారు. రబ్బరు తోటల దగ్గర అంతర్ పంటలు కూడా వేసుకోవచ్చునని అందుకు ఐటీడీఏ ద్వారా అంతర్ పంటలకు తోడ్పాటు అందించాలని ఆయన అన్నారు. రబ్బర్ తోటల రైతులకు వారి వారి పిల్లల చదువులకు, పెండిళ్లకు రబ్బర్ బోర్డు ద్వారా ప్రోత్సాహాలు కూడా ఉన్నవని ఈ వివరాలని తెలుగులో ప్రింట్ చేయించి రైతులకు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రబ్బర్ రైతులకు అందించే విధంగా మా వంతు కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రబ్బర్ రైతుల సమస్యలు ఏమైనా ఉన్న ఎడల రంపచోడవరం రబ్బర్ రబ్బర్ రైతుల సమస్యలు ఏమైనా ఉన్న




ఎడల రంపచోడవరం రబ్బంబోర్డు అధికారులకు సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. కేరళ రాష్ట్రం కొట్టాయం రబ్బర్ బోర్డ్ కమిషనర్ డాక్టర్ సుజి మాట్లాడుతూ రబ్బర్ మొక్కలకు ఎప్పటికప్పుడు ఎరువులు వేసుకుంటూ సంరక్షించుకున్న ఎడల రానున్న తరాల వారికి మంచి భవిష్యత్తు ఇవ్వవచ్చని రైతులను ఆయన కోరారు. ప్రతి మొక్కను ఎప్పటికప్పుడు చాలా జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన అన్నారు. సీజన్లో ప్రతిరోజు రబ్బర్ పాలు ఎలాగా తీయాలో చాలామంది రైతులు రబ్బర్ బోర్డు ద్వారా కొట్టాయం లో శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. రబ్బర్ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఎప్పటికప్పుడు రబ్బర్ బోర్డు అధికారుల సిబ్బంది నుండి రైతులు సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు తేలుసుకోవాలని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలోని గిరిజన రబ్బర్ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా మా వంతు కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ప్రాంత రబ్బర్ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రబ్బర్ బోర్డు ద్వారా సహాయ సహకారాలు అందించే విధంగా ఐటీడీఏ కూడా సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రబ్బర్ బోర్డ్ జాయింట్ డైరెక్టర్ పి.ఆర్ముగం, జడ్పిటిసి సభ్యులు గొర్లె.బాలాజీ బాబు, రబ్బర్ బోర్డు ఏ డి వో లు సుశాంత్ కుమార్ నాయక్, డాక్టర్ సుశీల్ కుమార్, పి హెచ్ ఓ దేవదానం, గోవిందస్వామి, రబ్బర్ బోర్డు క్షేత్రస్థాయి అధికారి సాల్మన్ రాజ్ రబ్బర్ బోర్డు ఇంజనీర్లు, రబ్బర్ బోర్డ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

## భవన నిర్మాణ, ఇతర రంగాల కార్మికుల, వారి కుటుంబాల సంక్షేమము ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

## కార్మిక, కర్మాగార, బాయిలర్స్ మరియు వైద్య బీమా సేవల శాఖామంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్

విజయవాడ ఆగస్టు 5 (ఎల్లో సింగం)

ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ మరియు ఇతర కార్మికుల సంక్షేమశాఖ కార్యాలయంలో కార్మిక సంక్షేమ బోర్డు సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి హాజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల రక్షణకు కార్మిక శాఖ అనేక చర్యలు తీసకుంటుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు ఊచకోతకు గురయ్యారని, కూటిమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా రంగాల కార్మికుల సంక్షేమంకు పెద్దపీట వేశామన్నారు. అందులో భాగంగానే ప్రతి పట్టణంలో అడ్డాకూలీగా రోడ్లపై గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి రాకుండ వారి కోసం పక్కా భవనాలను నిర్మించాలని ప్రతిపాదనను బోర్డు సమావేశంలో తీసుకున్నామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో ఇంటిగ్రేటేడ్ కార్మిక భవనాలను నిర్మించనున్నామని, క్రమంగా ప్రతి నియోజకవర్గంలో ఒక భవనం నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశానమన్నారు. అంతేకాకుండ కార్మకులు, వారి కుటుంబ సభ్యులు నైపుణ్యం పెంచే విధంగా వారికి నైపుణ్య శిక్షణ అందించనున్నామన్నారు. అలాగే ప్రతి ఫ్యాక్టరీలో ఒక సేఫ్టీ అధికారిని ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నామని, దీంతో ప్రమాదాల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడతాయన్నారు. ఇందుకోసం యూనివర్సిటీలతో ఎంఓయు చేసుకున్నామని వివరించారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టగానే పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగిపోయి పరిశ్రమలు స్థాపనకు ఇండస్ట్రీయలిస్ట్ లు తరలి వస్తున్నారని, దీంతో మన రాష్ట్రంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఏడాదికి 50 రోజుల కంటే ఎక్కువ పనిచేసేవారిని కార్మికులుగా గుర్తిస్తున్నామని, నరేగా కార్మికులను గుర్తించడంతో రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది కార్మికుల సంఖ్య పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో సెస్స్ సరిగ్గా వసూలు కావడం లేదని, వారి రక్షణ కోసం సెస్స్ వసూళ్లపై దృష్టిసారించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్మికులను కూడా పరిగణలోకి తసుకురానున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమ మండలి ఛైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిన కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను పున:రుద్ధరిస్తున్నామన్నారు. కార్మికులు సంక్షేమ ఫలాలు సంపూర్ణంగా అందుకునేలా రిజిస్ట్రేషన్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆదేశాల మేరకు సెస్స్ కలెక్షన్లు పెరగడానికి కృషి చేస్తున్నామన్నారు. 2014-



19 మధ్యలో కార్మికుల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అటుపై అధికారం చేపట్టిన ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేసిందని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న సంక్షేమ కార్యక్రమాలను అధ్యాయనం చేసి ఉత్తమమైన వాటిని మన రాష్ట్రంలో అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో కార్మిక శాఖ కమిషనర్ శేషగిరి బాబు, అడిషినల్ సెక్రటరీ గంధం చంద్రుడు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ఎజెండా: మంత్రి నిమ్మల రామానాయుడు





పెడన నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు ఇరిగేషన్ అధికారులతో సమావేశంలో పాల్గున్న మంత్రి నిమ్మల రామానాయుడు గారు మరియు పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ నియోజకవర్గంలోని కాలువలు, డ్రైన్ల ప్రస్తుత పరిస్థితిపై.... ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గారు అధికారులు, నీటి సంఘాల కమిటీ పెద్దల నుండి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి రామానాయుడు అనంతరం గుడ్లవల్లేరు లకుల వద్దకు వెళ్లి నీటి పరిస్థితి తెలుసుకున్నారు మంత్రి నిమ్మల రామానాయుడు గారు మాట్లాడుతూ ఏడాదిలో రైతుల సంక్షేమానికి ఎంతో చేశాం రానున్న నాలుగేళ్లలో రైతులను సంతోషపరిచేలా కాలువలు, డ్రైన్ల ను అభివృద్ధి పరుస్తాం కూటమి ప్రభుత్వానికి రైతులు అండగా నిలవాలి కృష్ణ డెల్టా శివారు ప్రాంతాలకు సైతం నీరు అందించే బాధ్యత నాది కాలువల వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు ఫీల్డ్ విజిట్ చేశాం. వర్ష భావంతో కెనాల్స్ పైనే ఆధార పడాల్సి వస్తుంది. రెవెన్యూ,ఇరిగేషన్ , వ్యవసాయ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ...కెనాల్స్ నీటి ప్రవాహం తగ్గకుండా పనిచేయాలనీ ఆదేశాలు ఇచ్చాం.నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించే ప్రసక్తి ఉండదు... చర్యలు తీసుకుని తీరుతాం.రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ఏజెండా వర్షాభావం తలెత్తిన నీటి కొరత తలెత్తకూడదని సీఎం చంద్రబాబు ఆదేశించారు చంద్రబాబు ముందు చూపుతూనే నిర్మించిన పట్టి సీమా వల్లనే ,నేడు నీటి స్థిరీకరణ జరిగింది.పట్టిసీమ వట్టి సీమనీ జగన్ అన్నాడు...13వందల కోట్లతో నిర్మిస్తే 50వేల కోట్ల ఆదాయం వచ్చింది ఆఖరి రైతు వరకు ప్రభుత్వంపై సంతృప్తిగా ఉండాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యం.జగన్ ప్రభుత్వం సాగునీటి వ్యవస్థను అస్తవ్యస్తం చేసింది ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం 100 కోట్లు ఖర్చు చేస్తే...ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం700కోట్లు ఖర్చు చేసింది.గత ప్రభుత్వ పాపాలు... నీటి వ్యవస్థలకు శాపాలుగా మారాయి.ప్రజల నీటి అవసరాన్ని గుర్తించిన చంద్రబాబు.... ఒక లక్ష్యంతో పనిచేస్తున్నారు.సమన్వయం చేసుకుంటూ శివారు ప్రాంతాలకు నీరు వెళ్లేలా చర్యలు తీసుకుంటాం.ప్రభుత్వం చేస్తున్న కృషికి రైతులు సహకరించాలి....ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గారు మాట్లాడుతూ శివారు ప్రాంతమైన పెడనలో ప్రతి ఏటా నీటి ఎద్దడి తలెత్తేది. సమస్యలపై నేను ఒక్కసారి మంత్రి రామానాయుడుతో మాట్లాడితే ఆయన రెండు సార్లు ఫోన్లు చేసి సమస్యలు పరిష్కరిస్తున్నారు.ఎమ్మెల్యేగా నియోజకవర్గ వ్యాప్తంగా ఎలా కష్టపడ్డారో మంత్రిగా రైతుల సమస్యలపై రామానాయుడు గారు స్పందిస్తున్నారు. ఈ ఏడాది పేడన నియోజకవర్గంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సోదరుడు రామానాయుడు గారికి వివరించారుఎమ్మెల్యే వెనిగండ్ల రాము గారు మాట్లాడుతూ మంత్రి రామానాయుడు గుడివాడ రావడం అదృష్టంగా భావిస్తున్నా సోదరుడు రామానాయుడు నాకు ఆదర్శప్రాయుడు.నిత్యం ప్రజల మధ్య ఉండే మనిషి రామానాయుడు నుండి.... అనేక విషయాలు నేర్చుకున్నాను.ప్రజల సమస్యలపై తాను అడిగిన వెంటనే స్పందిస్తూ రామానాయుడు నాకు ఎన్నో సూచనలు చేసేవారు.మంత్రి రామానాయుడు సహకారంతో గుడివాడ నియోజకవర్గంలో కాలువలు, మరియు డ్రైనేజీలలో అనేక అభివృద్ధి పనులు చేశాం. రానున్న రోజుల్లో మిగిలిన సమస్యల పరిష్కారానికి సహకరించాలని సోదరుడికి విజ్ఞప్తి చేస్తున్న. గుడివాడలో రైతులు సంతోషంగా ఉన్నారంటే అది రామానాయుడు సహకార ఫలితమే.ఆయన అడుగు జాడల్లో నడుస్తూ ప్రజలతో ఉంటూ... వారికి మంచి చేయడానికి కష్టపడతాను. చివరి ఎకరాకు నీరు ఇస్తాం....ఒక్క ఎకరాను మునగనివ్వం...ఈ కార్యక్రమంలో ఏపీ వేర్హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు గారు కూటమి నాయకులు కార్యకర్తలు ఇరిగేషన్ అధికారులు రైతులు రైతు సంఘం అధ్యక్షులు డిసీ చైర్మన్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతి ఉట్టిపడాలి : పిఒ



సీతంపేట ఆగస్ట్ 5 (ఎల్లో సింగం)

ఈనెల 9న జరుగు ప్రపంచఆదివాసీ దినోత్సవాన్ని గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఉట్టిపడేలానిర్వహిస్తామని ఐటిడిఎ పిఒ సి. యశ్వంత్5 కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఐటిడిఎ5 సెక్టోరల్, పోలీస్ అధికారులతో ప్రపంచ ఆదివాసిదినోత్సవ ముందస్తు ఏర్పాట్లపై సమావేశాన్నిఎస్ఆర్ శంకరన్ మీటింగ్ హాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ ఈనెల 9నపపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాన్నిహఘనంగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లుచేయాలన్నారు. శోభాయాత్ర లో గిరిజనసంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడాలన్నారు.ఆయా గిరిజన జాతులకుచెందిననృత్యాలుప్రదర్శించాలన్నారు. అడవితల్లి విగ్రహానికి రంగులు వేసి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు.అన్ని శాఖలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటుచేయాలని సూచించారు. గిరిజన ప్రజలు,విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని సూచించారు. సంబరాలకు విచ్చేసినప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండాచూసుకోవాలని అన్నారు. తాగునీరు సదుపాయంకల్పించాలని అన్నారు. మధ్యాహ్న భోజనంలోఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లుచేయాలన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఎటువంటి ఆటంకాలు జరగకుండా పోలీసు వారుబందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.జిల్లా సీతంపేట ఐటిడిఎ పరిధిలో గల నాలుగుమండలాల గిరిజన ప్రజలతో ఎన్టీఆర్ గ్రీన్ ఫీల్డ్ స్టే డియంలో ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు.గిరిజన ప్రజలు,విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని సూచించారు. సంబరాలకు విచ్చేసినప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండాచూసుకోవాలని అన్నారు. తాగునీరు సదుపాయంకల్పించాలని అన్నారు. మధ్యాహ్న భోజనంలోఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లుచేయాలన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఎటువంటి ఆటంకాలు జరగకుండా పోలీసు వారుబందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.జిల్లా సీతంపేట ఐటిడిఎ పరిధిలో గల నాలుగుమండలాల గిరిజన ప్రజలతో ఎన్టీఆర్ గ్రీన్ ఫీల్డ్ స్టే డియంలో ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు.అలాగే శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన 16మండలాల గిరిజన ప్రజలతో పాతపట్నంలోని మార్కెట్ యార్డు ఆవరణలో ఈ దినోత్సవాలు నిర్వహిస్తామనిఅన్నారు. సమావేశంలోజి. చిన్నబాబు, డిడి అన్నదొర, ఇఇ కుమార్, ఎఇసునీల్, సిఐ చంద్రమౌళి, ఎస్సై అమ్మనరావు,పిహెచ్ ఒ గణేష్, డిప్యూటీ డిఇ రామ్మోహనరావు,డిప్యూటీ ఎఇసునీల్, సిఐ చంద్రమౌళి, ఎస్సై అమ్మనరావు,పిహెచ్ ఒ గణేష్, డిప్యూటీ డిఇ రామ్మోహనరావు,డిప్యూటీ డిఎంహెచ్ ఒ విజయపార్వతి, ఇతరఅధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరులో వరలక్ష్మీ వ్రతానికి విస్తృత ఏర్పాట్లు

## టీటీడీ ఆలయాల్లో 'సౌభాగ్యం' కార్యక్రమం

తిరుచానూరు,
ఆగస్టు 8వ తేది వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. భక్తులు అమ్మవారి దర్శనాన్ని సౌకర్యవంతంగా పొందేందుకు ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా తిరుచానూరు ఆలయం పరిధిలో ప్రత్యేక క్యూ లైన్లు, భక్తులకు అన్నప్రసాదం, తాగునీటి సరఫరా, శోభాయమానంగా విద్యుద్దీపాల అలంకరణలు, పుష్పాలంకరణ, పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 నుండి 12 గంటల వరకు ఆస్థాన మండపంలో వరలక్ష్మీ వ్రతం నిర్వహించబడుతుంది. భక్తులు ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఆలయం పరిధిలో ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయడంతో పాటు ఎస్వీబీసీ



ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు అందించనున్నారు. అదే రోజు సాయంత్రం అమ్మవారు స్వర్ణరథంపై మాడ వీధులలో విహరిస్తారు. ఈ శోభాయాత్ర భక్తులను కనువిందు చేయనుంది.

**టిటిడి ఆలయాల్లో సౌభాగ్యం:**
మహిళా భక్తులకు 'సౌభాగ్యం' కార్యక్రమం ద్వారా అమ్మవారి అనుగ్రహం అందేలా చర్యలు చేపట్టారు. అదేవిధంగా, రెండు తెలుగు రాష్ట్రాల్లోని 51 టీటీడీ స్థానిక ఆలయాల్లో నిర్వహించే 'సౌభాగ్యం' కార్యక్రమం ద్వారా మహిళా భక్తులకు అక్షింతలు, పసుపు దారాలు, కుంకుమ, కంకణాలు, శ్రీలక్ష్మీ అష్టోత్తర శతనామావళి పుస్తకం, గాజులు వంటి పవిత్ర సామగ్రిని పంపిణీ చేయనున్నారు. టీటీడీ ఆలయాల్లో సదరు అధికారులు, సిబ్బంది ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి అచ్చెన్నాయుడు దంపతులు





ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం ఉదయం మంత్రి అచ్చెన్న దంపతులు ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అచ్చెన్న దంపతులకు ఆలయ ఈవో సీనా నాయక్ అమ్మవారి చిత్రపటాన్ని అందచేశారు. అచ్చెన్న దంపతులకు ఆలయ ఈవో సీనా నాయక్ అమ్మవారి చిత్రపటాన్ని అందచేశారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, సిరిసంపదలు, సుఖసంతోషాలతో ఉండాలని, సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి మరిన్ని పెట్టుబడులు రావాలని, పంటలు బాగా పండి, రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మంత్రి అచ్చెన్న తెలిపారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రివర్యులు



టీజీ భరత్ గారి పుట్టినరోజు సందర్భంగా మద్దూర్ నగర్ తెలుగు తోట నందు రంగస్థలకళాకారులకు స్వీట్లుపంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ సాంస్కృతి విభాగం జిల్లా అధ్యక్షుడు పి హనుమంతరావు చౌదరి ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ సెక్రెటరీ లక్ష్మీ పద్మా చౌదరి,నంది అవార్డు గ్రహీత దస్తగిరి, డివిన్ వి,సుబ్బయ్య, బైలప్పలషఫీ ,హార్మోనిస్టు వెంకటేశ్వర్లు, అవార్డు గ్రహీత రామకృష్ణ, పుల్లయ్య, చాంద్ భాషా, షేక్షావలి, మొదలగురంగస్థలకళాకారులు పాల్గొన్నారు ప్రతి ఒక్కరూ మంత్రి భరత్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా హనుమంతరావు చౌదరి మాట్లాడుతూ కర్నూలు నగర అభివృద్ధి కోసం పాటు పడుతూ ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న టీజీ భరత్ గారు పరిశ్రమల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి వెంట లోకేష్ బాబు గారితో కలిసి సింగపూర్ వివిధ దేశాలలో పర్యటించి ఆంధ్రప్రదేశ్కు, మరియు కర్నూలు నగరానికి ఎన్నో పరిశ్రమలు తీసుకురావడానికి శ్రమిస్తున్నారని కళాకారులను కూడా గుర్తించి కళాకారులు ఆదుకోవాలి అన్నారు ఇప్పటికే టీజీ వెంకటేష్ గారు టీజీవికళాక్షేత్రం స్థాపించి ఎంతోమంది కళాకారులను ఆదుకున్నారు ,పరిశ్రమల మంత్రి టీజీ భరత్ గారికి మద్దతు తెలియజేస్తూ కళాకారుల అభినందనలు

## చింగలూరి హేమలత వైద్య ఖర్చులకు కమ్మవారి ఐక్య సేవాసమితి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చేయూత

### గత ఐదు సంవత్సరాలలో 246 మంది నిరుపేదలకు కోటి రూపాయల ఆర్థిక సహాయం పరుచూరి రామకృష్ణ







హనుమాన్ జంక్షన్
బాపులపాడు గ్రామానికి చెందిన చింగలూరి హేమలత కు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో, కాలు చెయ్యి పనిచేయకుండా పోయాయి, ఆర్థిక ఇబ్బందుల వలన వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నామని సమితికి విజ్ఞప్తి చేయగా కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 30336 రూపాయలు చెక్కును, సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ, సమితి గౌరవ సలహాదారులు అట్లూరి రాజశేఖర్ స్వయంగా హేమలత ఇంటికి వెళ్లి చెక్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ సమితి ద్వారా ఇది 246 వ సేవా కార్యక్రమమని ఐదు సంవత్సరాలలో 246 మంది నిరుపేదలకు సమితి ద్వారా కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలియజేశారు. సమితి ద్వారా ఉచిత వైద్య శిబిరాలు, వృద్ధాశ్రమాలలో వృద్ధులకు మౌలిక సదుపాయాలు, ఆహారం పండ్లు మందులు అందజేస్తున్నట్లు పరుచూరి రామకృష్ణ తెలియచేశారు ఈ సందర్భంగా సమితి గౌరవ సలహాదారులు అట్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ సమితి ద్వారా నిరుపేద విద్యార్థులకు, పేదరికంతో వైద్యం చేయించుకోలేని వారికి, అత్యవసర పరిస్థితులలో అట్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ సమితి ద్వారా నిరుపేద విద్యార్థులకు, పేదరికంతో వైద్యం చేయించుకోలేని వారికి, అత్యవసర పరిస్థితులలో కుల మతాలకతీతంగా మందులు, ఆహారం పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమితి సహాయ కార్యదర్శి పొట్లూరి శ్రీ సత్య పణింద్ర కుమార్, వీరమాచినేని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెనమలూరు ఎమ్మెల్యే ని కలిసిన వేమిరెడ్డి



కృష్ణాజిల్లా పెనమలూరు ఆగస్టు 5
పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడే ప్రసాద్ ను మంగళవారం వేమి రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ గంట రవితేజ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు ముఖ్య అంశాలపై చర్చించారు. నెల్లూరు నగరంలో మంత్రి నారాయణ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కు వివరించారు.

# ఏపీలో పెట్రోలియం,గ్యాస్ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వండి

**- కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి ఎంపీల విజ్ఞప్తి**

**- పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**- రామాయపట్నం వద్ద బీపీసీఎల్ ఏర్పాటుకు సహకరించాలని వినతి**

ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోలియం, గ్యాస్ రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఇంధన మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు.. వివిధ ప్రతిపాదనలను వేగవంతం చేయాలని టిడిపి ఎంపీల బృందం సోమవారం కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరిని కలిసి విన్నవించారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహా ఇతర ఎంపీలు రాష్ట్రానికి సంబంధించిన మూడు కీలకమైన ప్రతిపాదనలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వీటి ద్వారా రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధితోపాటు సామాజిక సంక్షేమ అభివృద్ధి జరుగుతుందన్నారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలోని రామయపట్నం వద్ద బిపిసిఎల్ రిఫైనరీ ఏర్పాటును వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీల బృందం విజ్ఞప్తి చేసింది. దాంతోపాటు %హాచీ+జ% జాక్-అప్ రిగ్ కాంట్రాక్టును ఇవ్వడానికి హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌ను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని 65.40 లక్షల మంది దీపం లబ్ధిదారులందరినీ ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద తగిన ప్రయోజనాలను అందించాలని కోరారు.



ఈ ప్రతిపాదనలు జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఉంటాయని, జాతీయ ఇంధన భద్రతకు ఉపయోగపడతాయని, కాబట్టి సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## ఎరువుల కొరతను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కనపర్తి, రైతు నేతలు

అవనిగడ్డ::5/8/25 ఎల్లో సింగం న్యూస్



అవనిగడ్డ నియోజకవర్గంలో నెలకొన్న ఎరువుల కొరత సమస్యనుఅవనిగడ్డ నియోజక వర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తిశ్రీనివాసరావు వ్యవసాయశాఖమంత్రి అచ్చెన్నాయుడు ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా డాష్ బోర్డులో అన్ని మండలాల్లో ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని అధికారులు చూపిస్తున్నారని, కానీ వాస్తవంగా నియోజకవర్గంలో రైతులకు ఈ సమయంలో అవసరమైన యూరియా, డిఏపి కొరత తీవ్రంగా ఉందని మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెంనాయుడు, కమిషనర్ ఢిల్లీరావుల దృష్టికి కనపర్తి శ్రీనివాసరావు తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కమిషనర్ ఢిల్లీరావు వెంటనే జిల్లా రెవెన్యూ అధికారికి ఈ విషయమై రైతులతో మాట్లాడి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించగా, డీఆర్వో చంద్రశేఖర్ రావు, అవనిగడ్డ తహసీల్దార్ నాగమల్లేశ్వర రావు కనపర్తి శ్రీనివాసరావుతోనూ, నియోజకవర్గ రైతు నాయకుడు మిక్కిలినేని మధుతో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు దుకాణాల వద్ద అధికారులు చెబుతున్నట్లుగా ఎరువుల నిల్వలు ఉన్న మాట వాస్తవమేనని, అయితే యూరియా, డిఏపిలతో జింక్ వంటి అవసరమైన మైక్రో న్యూట్రియంట్స్ కొనుగోలు చేయాలని దుకాణదారులు రైతులపై ఒత్తిడి తెస్తున్నారని. రూ.266లకు అమ్మాల్సిన యూరియాను రూ.310 నుంచి రూ.330 మధ్య విక్రయిస్తున్నారని, రూ.1350లకు విక్రయించాల్సిన డిఏపి రూ.1510 మేర విక్రయిస్తున్నారని, అది కూడా మైక్రో న్యూట్రిషియన్స్ తీసుకుంటేనే యూరియా, డిఏపి ఇస్తున్నారని మిక్కిలినేని మధు డిఆర్వోకు వివరించారు. దీనిపై తక్షణం విచారణ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎరువుల సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిఆర్వో ఆదేశించారు. ప్రతీ సొసైటీకి రెండు లోడ్లు యూరియా, రెండు లోడ్లు డిఏపి సరఫరా చేస్తే రైతులకు ఇబ్బందులు ఉండవని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కనపర్తి శ్రీనివాసరావు, మిక్కిలినేని మధులు డిఆర్వోకు సూచనలు చేయగా, దీనిపై ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని డిఆర్వో చంద్రశేఖర్ రావు హామీ ఇచ్చినట్లు కనపర్తి శ్రీనివాసరావు తెలిపారు.

## “సుపరిపాలనలో తొలి అడుగు”



విజయనగరం నియోజకవర్గం ఎల్లో సింగం న్యూస్

“సుపరిపాలనలో తొలి అడుగు” కార్యక్రమంలో భాగంగా ఈరోజు విజయనగరం మండలం పినవేమలి, రాకోడు మరియు జొన్నవలస గ్రామాలలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పినవేమలి మరియు జొన్నవలస గ్రామాలలో సమావేశం నిర్వహించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు..

## కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో ఎంపీ వేమిరెడ్డి భేటీ

**- ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుపై మరోసారి చర్చ**

**- సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి**

**- త్వరితగతిన ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వెల్లడి**



నెల్లూరులో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటును వేగవంతం చేసేలా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు కృషి చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ గారిని, ఈఎస్ఐసీ డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్ గారిని కలిసిన ఎంపీ వేమిరెడ్డి... సోమవారం పార్లమెంట్ భవనంలోకి కేంద్ర మంత్రి కార్యాలయంలో మన్‌సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుతో కలిసి కేంద్రమంత్రి కార్యాలయానికి వెళ్లిన ఎంపీ వేమిరెడ్డి.. ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుపై సుధీర్ఘంగా చర్చించారు. హాస్పిటల్ ఏర్పాటుకు సంబంధించి ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుపై సుధీర్ఘంగా చర్చించారు. హాస్పిటల్ ఏర్పాటుకు సంబంధించి అన్ని అంశాలను వివరించారు. ఇప్పటికే స్థల పరిశీలన పూర్తయినట్లు పేర్కొన్నారు. సిబ్బంది క్వార్టర్స్ కు కూడా స్థలాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ మేరకు త్వరితగతిన హాస్పిటల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దాంతో సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి... నెల్లూరులో హాస్పిటల్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## బిసి 42% రిజర్వేషన్ సాధనకు ఢిల్లీ బయలెళ్ళిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

### టిపిసిసి పిలుపు నెపథ్యంలో జంతర్ మంతర్ లో జరిగే రిజర్వేషన్ సాధన సభకు హాజరు కానున్న నేతలు

భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 5 (ఎల్లో సింగం ప్రతినిధి:



తెలంగాణ ప్రధేశ్ కాంగ్రెస్ కమిటి పిలుపు మేరకు బిసి 42% రిజర్వేషన్ సాధన కొరకు బిజేపి ప్రభుత్వంకు కనువిప్పు కలిగించేందుకు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన నిరసన ధర్నా కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ నేతలతో కలిసి కదిలివెళ్ళిన ఇల్లందు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య వారితో పాటు ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు వారితో పాటు బయ్యారం సొసైటి చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి,బయ్యారం మండల నాయకులు ప్రవీణ్ నాయక్,సిసి రాజేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా శత్రుచర్ల విజయరామరాజు జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....



మాజీ రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శత్రుచర్ల విజయ రామరాజు పుట్టినరోజు వేడుకలను చినమేరంగి గ్రామంలో తన నివాసం లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన, రాష్ట్ర ప్రభుత్వ విప్ , కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, పాల్గొని శత్రుచర్ల విజ యరామరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గం పరిధిలో గల జియ్యమ్మవలస, గరుగుబిల్లి, కురుపాం, గుమ్మలక్ష్మీపురం, కొమ రాడ మండలాల తెలు గుదేశం, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని శత్రుచర్ల విజయరామ రాజు కు శు భాకాంక్షలు తెలియజేశారు. అంతేకా కుండా పాతపట్నం, పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గాల నుండి తెలుగుదేశం నాయకు లు విచ్చేసి మాజీ మంత్రి విజయరామరాజు కు పుట్టినరోజు శుభాకాంక్ష లు తెలియజేశారు. బొబ్బిలి, కురుపాం ఎమ్మెల్యేలు ఇరువురు కలిసి స్థానిక హాస్పిటల్ లో రోగులకు రొట్టెలు, పండ్లు అందించారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా, మూడుసార్లు పార్లమెం ట్ సభ్యునిగా, ఒక పర్యాయం ఎమ్మెల్సీగా, రెండుసార్లు క్యాబినెట్ మంత్రిగా శత్రుచర్ల విజ యరామరాజు పని చే శారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన శత్రు చర్ల 45 సంవత్సరాలు కు పైగా కురుపాం నియోజకవర్గం 45 సంవత్సరాలు కు పైగా కురుపాం నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల ఇప్పటికీ పరిష్కారానికి కృషి చేస్తూనే ఉన్నారు. నాగూరు, పాతపట్నం, పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎమ్మెల్యేగా పనిచేశారు. పార్వతీపురం పార్లమెంట్ స్థానానికి మూడుసార్లు ఎంపీగా పనిచేశారు. రాష్ట్ర అటవీ శాఖ, రవాణా శాఖ, మైనర్ ఇరిగేషన్ శాఖలకు మంత్రిగా శత్రుచర్ల విజయరామ రాజు పనిచేశారు. మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకు లు శత్రుచర్ల విజయరా మరాజు జన్మదిన వేడు కల్లో అధిక సంఖ్యలో శత్రుచర్ల అభిమానులు పాల్గొన్నారు...

# అర్హులందరికీ పథకాలు అందేలా అధికారులు చూడాలి

**-కూటమి ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం**

**-విద్యార్థులకు సైకిళ్లు, దివ్యాంగులకు త్రిచక్ర వాహనాల పంపిణీ**

**- రూ.1.66 కోట్లతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్**

**-ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటిరవికుమార్**



అద్దంకి, ఎల్లో సింగం ప్రతినిధి.,.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులతో పాటు కూటమి నేతలు కూడా బాధ్యత తీసుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా కొరిశపాడులో మంగళవారం నాడు మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని దండు రామకృష్ణారెడ్డి ఉన్నత పాఠశాలలోని 56 మంది విద్యార్థిని, విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాలకు విద్యార్థులు ఉత్సాహంగా రావడానికి సైకిళ్లు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ శాతం లేకుండా విద్యార్థులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని విద్యార్థులందరికీ సైకిళ్లు పంపిణీ చేయడం లక్ష్యంగా నిర్ణయించుకున్నామని చెప్పారు. సైకిళ్లు పంపిణీ చేయడానికి అవసరమైన నిధులను %ూవఎఎెశీతీజూ జుఅవతీస్త్రఎ ×అ౦ఙఖ ాఱఎఙ్‌వ౦% ప్రతినిధులు తమ సీఎస్ఆర్ నిధుల నుంచి వెచ్చించి ఇచ్చారని తెలిపారు. విద్యార్థులకు సైకిళ్లు అందజేయడంలో %ూవఎఎెశీతీజూ జుఅవతీస్త్రఎ ×అ౦ఙఖ ాఱఎఙ్‌వ౦% వారు చూపిన చొరవను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అభినందించారు. పాఠశాలలో చదువుకునే 6 నుండి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థుల రాజకీయాలతో సంబంధం లేకుండా విద్యార్థులకు నాణ్యమైన వాటినే సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం క్రింద ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 13 వేల రూపాయల వంతున తల్లుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటం శుభ పరిణామమని స్పష్టం చేశారు. డిసెంబర్ నాటికి మొత్తం 10,000 సైకిళ్లను అద్దంకి నియోజకవర్గంలోని విద్యార్థినీ, విద్యార్థులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. తల్లికి వందనం, గ్యాస్ పథకాలనూ అమలు చేస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క వితంతు పెన్షన్ కూడా ఇవ్వలేదని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. కూటమి వచ్చిన వెంటనే సుమారు 1.10 లక్షల వితంతు పెన్షన్లను అర్హులకు అందించామన్నారు. ముందుగా రూ.1.66 కోట్లతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. ఈ ఆస్పత్రి నిర్మాణంతో పేదలకు వైద్యం మరింత అందుబాటులోకి వస్తుందన్నారు. అనంతరం అంబేద్కర్ నగర్ లో ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ను మంత్రి ప్రారంభించారు. జగజ్జీవన్ రావు కాలనీలో రూ.31 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను కూడా మంత్రి ప్రారంభించారు. అనంతరం కొరిశపాడులో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు %-% ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి., సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వేగవంతం చేశామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని మంత్రి గొట్టిపాటి వివరించారు. కూటమి ప్రభుత్వంలో పథకాల అమలు జరుగుతున్న తీరును ప్రజలను అడిగి మంత్రి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. కొరిశపాడులో 15 మంది దివ్యాంగులకు మోటర్ ట్రై సైకిళ్లను మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా పంపిణీ చేశారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఇప్పటికి 110 మంది దివ్యాంగులకు వాహనాలను ఉచితంగా అందించామన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ., కొరిశపాడు ప్రజలు మరో 20, 30 ఏళ్లు వెనుతిరిగి చూడకుండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇప్పటికే రూ.50 లక్షలతో ఎస్సీ కాలనీలో రోడ్లు, సైడ్ డ్రైన్లు వేయడంతోపాటు గ్రామంలో 150 విద్యుత్ స్తంభాలను వేశామన్నారు. కొరిశపాడు గ్రామంలో డొంక రోడ్లను కూడా అభివృద్ధి చేశామని తెలిపారు. అన్నదాతలకు ఇబ్బంది లేకుండా పొలాలకు వెళ్లే రోడ్లను కూడా అభివృద్ధి చేసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులతో పాటు స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఎంసీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి.,..

బొబ్బిలి మార్కెట్ కమిటీ యార్డు ఆవరణలో ఏఎంసీ గౌరవ అధ్యక్షులు మరియు, ఎమ్మెల్యే బేబినాయన,బుడా చైర్మన్ మరియు మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో మంగళవారం ఏఎంసీ నూతన పాలక వర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.. ఏఎంసీ ఏడీ రవికిషోర్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అతిథులం దరూ నూతన పాలకవ ర్గాన్ని ఉద్దేశించి ప్రసంగిం చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ తెర్లాం మండలం టీడీపీ అధ్య క్షులుగా ఉన్న నర్సుపల్లి వెంకటనాయుడు గత 40 ఏళ్లుగా పార్టీకి సేవ లు అందిస్తున్నారని అన్నారు, ప్రతిఒక్కరినీ కలుపుకుని వెళ్లే వ్యక్తిగా ఎంతో మంచి పేరు ప్రఖ్యాతలు కలిగిన వారని ఎమ్మెల్యే బేబినాయన కొనియా డారు.ఏఎంసీ ద్వారా బొబ్బిలి నియోజకవర్గ రైతాంగానికి ఏఎంసీ నూ తన పాలక వర్గ సభ్యు లు అన్ని విధాల సహా యసహకారాలు అంది స్తారని తనకు పూర్తి న మ్మకం ఉందని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. గత ప్రభుత్వ హాయాంలో ఏర్పడిన కమిటీ చేసిన పరిపాలనలా కాకుండా,బొబ్బిలి ఏఎంసీ చరిత్రలోనే ఈ పాలకవర్గం ఒక నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందని, వారికి తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పు డూ ఉంటాయని తెలుపారు,నుతన ఏఎంసీ సభ్యులందరికీ ఎమ్మెల్యే బేబినాయన శుభాకాంక్షలు తెలియ జేశారు.బుడా చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు మాట్లాడుతూ తెంటు కుటుంబంతో రెండు తరాలుగా కలిసి పనిచే స్తున్న వెంకటనాయుడు ఏఎంసీ చైర్మన్ గా నియ మింపబడటం చాలా సంతోషం కలిగించింద ని అన్నారు.ఇతర పార్టీ ల వారు ఎన్ని ప్రలోభా లు పెట్టినా లొంగకుండా పార్టీని నమ్ముకుని 40 ఏళ్లుగా ప్రజా సేవలో ఉన్నారని అన్నారు. పార్టీ విధివిధానాలకు కట్టుబడి పనిచేసే ప్రతి కార్యకర్తకు టీడీపీ సముచిత స్థానం కల్పిస్తుందని తెలియజే శారు. అలాగే మిగిలిన ఏఎంసీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపా రు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకులం తా నూతన పాలకవర్గా నికి శుభాకాంక్షలు తెలియజేశారు...

## ట్రాఫిక్ ఎస్ఐగా గడ్డం ప్రవీణ్



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 5 (ఎల్లో సింగం ప్రతినిధి:

కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ గా గడ్డం ప్రవీణ్ సోమవారం రాత్రి బాధ్యతలు చేపట్టారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐగా పనిచేసిన నరేష్ సిఐగా ప్రమోషన్ వెళ్లడంతో ఆ స్థానం ఖాళీ అయింది. ప్రవీణ్ గతంలో చుంచుపల్లి లక్ష్మీదేవి పల్లి ప్రాంతంలో ఎస్సైగా పనిచేసిన అనుభవం ఉంది ట్రాఫిక్ నియంత్రణకు తన వంతు కృషి చేస్తానని ప్రవీణ్ పేర్కొన్నారు..

## కె.ఎల్.వర్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు



తిరుపతి ఆగస్టు 5/ఎల్లో సింగం

బాపట్ల అర్బన్ డెవెలప్‌మెంట్ అథారిటీ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, ఏపి మునిసిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎల్. వర్మ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం తిరుపతిలోని ఆయన నివాసంలో కలిసి, సాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, తిరుపతి జిల్లా జాయింట్ సెక్రటరీ మునిచంద్రా రెడ్డిలి

## మైనారిటీ శాఖ ఆస్తుల జాబితా సిద్ధం కోసం కార్యాచరణ

### -మైనారిటీ శాఖాధికారులకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశం



అమరావతి,

రాష్ట్రంలో మైనారిటీ సంక్షేమ శాఖ కు అనుబంధంగా ఉన్న వివిధ ఆస్తుల జాబితాను సిద్ధం చేసేందుకు కార్యాచరణ ప్రారంభించాలని ఆ శాఖాధికారులకు రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశించారు. మంగళవారం వెలగపూడి సచివాలయం 3వ బ్లాక్ లోని మైనారిటీ సంక్షేమ శాఖ పేషి లో మంత్రి ఫరూక్ వివిధ అంశాలపై సమీక్ష చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, వక్ఫ్ సర్వే కమిషనర్ శిరీన్ బేగం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ బాషా, వక్ఫ్ బోర్డు సీఈఓ మొహమ్మద్ అలీ, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ.శేఖర్ తదితరులతో శాఖపరమైన వివిధ అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు.

## , యువకుడి సజీవ దహనం



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 5 (ఎల్లో సింగం ప్రతినిధి :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాలమండలం శంభుని గూడెం పంచాయతీ పరిధిలో దారుణ ఘటన చోటు చేసుకుంది. వెన్నెలబైలు గ్రామానికి చెందిన పర్సిక రాజు (35) అనే యువకుడు బైకుపై తన పొలం వద్దకు వెడుతుండగా, హైటెన్షన్ విద్యుత్ లైన్ తీగలు తగిలి అతను ప్రయాణిస్తున్న వాహనం దగ్ధమై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. విద్యుత్ మంటల్లో సజీవ దహనమవుతున్న రాజును చూసి అతని కుటుంబ సభ్యులు, బంధువులు రోదిస్తున్న తీరు పలువురిని కలచివేసింది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# నరసాపురం మెటల్ క్వార్య పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు- కుంజా శ్రీను

## న్యాయం చేయండి అని ఫిర్యాదు చేయడమే మేము చేసిన తప్పా?- నరసాపురం బాధిత ప్రజలు.





రంపచోడవరం ఆగస్టు 5 (ఏల్లో సింగం ప్రతినిధి) :నర్సాపురం మెటల్ క్వారీపై చర్యలు తీసుకోవడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావటం లేదని ఆదివాసి సంక్షేమ పరిషత్(274/16) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఆవేదన వ్యక్తపరిచారు. రంపచోడవరం మండలం నరసాపురం గ్రామంలో నిర్వహిస్తున్న మెటల్ క్వారీలు చట్ట విరుద్ధంగా ఉన్నాయని అలాగే ఆ క్వారీ వలన చుట్టుపక్కల రైతులు నష్టపోతున్నారని అంతేకాక ఆ మైనింగ్ ద్వారా వచ్చే ఆదాయం గిరిజనయేతరులు దోచుకుంటున్నారని. మైనింగ్ ద్వారా వచ్చే ఆదాయానికి సరైన జవాబుదారుతనం లేదని నిధులు దుర్వినియోగం జరుగుతున్నాయని అధికారులకు ఫిర్యాదు చేస్తే దానిపై క్షేత్రస్థాయిలో సరైన దర్యాప్తు జరపకుండా ఫిర్యాదుదారులని కార్యాలయాలకు పిలిపించి మైనింగ్ దారులకు వత్తాసు పలుకుతూ ఏకపక్షంగా అధికారులు మాట్లాడుతూ సరికాదని అంతేకాక నరసాపురంలో ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నంలో పత్రిక విలేకరులు కూడా క్షేత్రస్థాయిలో బాధితుల వివరణ తీసుకొని పత్రికలో న్యూస్ రాయడం వలన పత్రిక మిత్రులపై మరియు ఆదివాసుల పక్షాన పోరాడుతున్న ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులపై నరసాపురం గ్రామస్తులను ఉసిగొల్పటం ఎంతవరకు సమంజసం అని వీటన్నిటిపై సమగ్ర విచారణ జరిపి మైనింగ్ దారులపై క్రిమినల్ కేసులు వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం నడుస్తున్న మెటల్ క్వారీ పీసా నిబంధనలకు పూర్తి విరుద్ధంగా నడుస్తుందని, సొసైటీ క్వారికి ఎటువంటి బ్యాంక్ అకౌంట్ లేదని దాని ద్వారా వచ్చేటటువంటి ఆదాయం ఎవరు తింటున్నారో ఎక్కడికెళ్తుందో కూడా గ్రామస్తులకు తెలియదని అదేవిధంగా తప్పుడు పద్ధతిలో అనుమతులు పొంది నడిపిస్తున్న సింగిల్ వ్యక్తి క్వారీ కూడా నిబంధనలకు విరుద్ధంగానే ఉందని దాని ద్వారా వచ్చేటటువంటి ఆదాయంలో ఇప్పటి వరకి గ్రామ అభివృద్ధికి ఒక రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని పిసా చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో మైనింగ్ నిర్వహణ గ్రామసభ ఆమోదంతోనే జరగాలని అదేవిధంగా ప్రతి సంవత్సరం చట్టం లోని తొమ్మిదవ నిబంధన ప్రకారం సమీక్ష సమావేశం నిర్వహించాలని కానీ ఈ క్వారీ మొదలైన అప్పటినుండి ఇన్ని సంవత్సరాలు పాటు ఒక్క గ్రామసభ సమీక్ష సమావేశం జరగలేదని చుట్టుపక్కల రైతుల అభిప్రాయాలు కూడా తీసుకోలేదని ఎవరు నష్టపోతున్నారు ఎవరికి అన్యాయం జరుగుతుంది ఎవరు లాభపడుతున్నారు అనేటటువంటి అంశాలు కూడా ఈ క్వారీ కి సంబంధించిన మినిట్స్ లేవని ఆయన అన్నారు. ఫిర్యాదు చేసిన వెంటనే ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి దర్యాప్తు చేసి ఉంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని అధికారులు నిర్లక్ష్యం వల్లనే ఈరోజు నరసాపురం గ్రామంలో సంక్షోభం నెలకొందని ప్రజలే ముందుకు వచ్చి ఫిర్యాదు చేసిన అధికారులు చలించకపోతే ఇంకా బాధితులకు ఎవరు న్యాయం చేస్తారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుంటే తమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అవసరమైతే న్యాయపోరాటానికి న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన హెచ్చరించారు. ఫిర్యాదు చేసినందుకు ఫిర్యాదు చేసిన బాధితులని కార్యాలయాలు చుట్టూ తిప్పుతున్నారు గాని తమ గ్రామానికి వచ్చి ఏం జరుగుతుందో అని తెలుసుకునే ప్రయత్నం ఉన్నతాధికారులు చేయడం లేదని నరసాపురం గ్రామ మెటల్ క్వారీ వల్ల నష్టపోతున్న బాధిత ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు. ఇదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తన భూ సమస్య గురించి అధికారులకి ఫిర్యాదు చేస్తే ఆ సమస్య పరిష్కారం కోసం గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తామని నోటీసులు జారీచేసిన రెవెన్యూ అధికారులు మరి మేము అన్యాయం జరుగుతుంది న్యాయం చేయండి అని ఫిర్యాదు చేసి రెండు నెలలు దాటిన క్షేత్రస్థాయి దర్యాప్తుకు అధికారులు ఎందుకు మొహం చాటేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్వారీ వల్ల నష్టపోతున్న ప్రజలకు న్యాయం చేయాలని వాళ్లు కోరారు. తమ సమస్యలను ఆదివాసి నాయకులకు పత్రిక విలేకరులకు తెలియజేస్తే అప్పుడైనా అధికారులు స్పందిస్తారని అనుకుంటే మాకు న్యాయం చేయటం కోసం నిలబడిన వారిపై కూడా మైనింగ్ దారులు కొంతమంది గ్రామ ప్రజలను రెచ్చగొట్టి వారిపై అవినీతి ఆరోపణలు చేయడం బాధాకరంగా ఉందని వారు ఆవేదన వ్యక్తపరిచారు.

## సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఐఎన్టియుసి



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 5( ఎల్లో సింగం ప్రతినిధి : కొత్తగూడెం ఏరియా లోని రుద్రంపూర్ లో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ఐఎన్టియుసి నాయకుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడమై నది, ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ పాల్గొని, వారు మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పలు అంశాలపై గోదావరిఖనిలో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో తీర్మానించిన అంశాలను కొత్తగూడెం ఏరియా నాయకులకు తెలియజేస్తూ అందులో ముఖ్యంగా కారుణ్య నియమకాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు కొన్ని నెలలుగా అన్ఫిట్ చేయకుం డా డ్యూటీ లేక కుటుంబాన్ని పోషించలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న ఉద్యోగులకు మరోసారి బోర్డులో అవకాశం కల్పించాలని, సొంత ఇంటి కల, పెర్క్స్ పై ఆదాయపన్ను రాయితీ,సూటబుల్ జాబ్ ఇతర పలు సమస్యలపై చర్చించారని తెలియజేశారు. సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల ఏడో తారీఖున మైన్సు, ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్లలో ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు,ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలపాలని తెలియజేశారు. అదేవిధంగా 14 వ తారీకు రోజున జి.ఎం కార్యాలయం ముట్టడికి ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు. కార్మికుల పక్షాన ఎల్లప్పుడు ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రాజేశ్వరరావు, సెంట్రల్ మరియు బ్రాంచ్ నాయకులు జీదుల రాజేశ్వరావు, మేంగాని అశోక్, మల్లారపు కొమరయ్య , సీతారామరాజు, ట్రెజరర్ భీముడు,ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య గోపి కుమార్ స్వామి,ఎండి సత్తార్ పాష, కే నట్రాజ్, మోహన్ రెడ్డి, డి శంకర్ బాబు సిహెచ్ సాగర్, మల్లికార్జున్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంఘవిర ఐమంత్స్, బి వెంకటస్వామి,వై శంకర్, చందులాల్, బింగి గోపాల్, శ్రీమన్నారాయణ, సత్యనారాయణ, జడల చంద్రశేఖర్, భాను కమల్, కే కుమార్, క్రాంతి కుమార్, టి రమేష్, పి కృష్ణ, వల్లాల సాంబశివరావు, కొమ్ము సాంబయ్య, లక్ష్మీనారాయణ కోరి, బండి సంపత్, డేవిడ్ రాజ్, లెనిన్ బాబు, అమర్ లాల్, వేణుగోపాల్, మంగ రమేష్, ఐఎన్టియు సి వివిధ కమిటీ నాయకులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారులి

# పి.వి.ఎన్ కాలనీలో కార్ షెడ్ నిర్మాణలు చేపట్టాలి

## జి.ఎం కు వినతిపత్రం ఇచ్చిన రజాక్



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 5 ఎల్లో సింగం ప్రతినిధి: సత్తుపల్లిలో ఉద్యోగుల నివసిస్తున్న పి.వి.ఎన్ సెంటర్ కాలనీ లో ఉన్న ఎం.డి బ్లాక్ కోటర్స్ , ఎం.సి బ్లాక్ కోటర్స్ లకు ఉద్యోగుల వెహికల్స్ పార్కింగ్ చేసుకోవడానికి అనుకూలంగా షెడ్ నిర్మాణాలు చేపట్టాలని ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ శాలెం రాజు కు వినతిపత్రం ఇచ్చిన సత్తుపల్లి ఐఎన్టియుసి నాయకులు. వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ అదేవిధంగా కాలనీలో ఇతర మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. అదేవిధంగా జే.వి.ఆర్ ఓసీపీలో దుర్గాదేవి అమ్మవారి ఆలయంకు దగ్గరలో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు చెల్లించే విధంగా షెడ్ నిర్మాణం చేపట్టాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ ను కోరడం జరిగిందని తెలియజేశారు. పై విషయాలపై జనరల్ మేనేజర్ షలెం రాజు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు పంపిస్తారని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తీగల క్రాంతికుమార్ , పోశం శ్రీనివాస్ , అశ్వక్ , మల్లారపు కొమరయ్య , సీతారామరాజు , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసీ ) , పోగుల నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) కోటి , రమేష్ , నవీన్ , రామకృష్ణ , అఫ్రోజ్ , రత్నాకర్ , పొట్టి కిరణ్ , దావూద్ , మోహన్ , గుమ్మడి వెంకటేశ్వర్లు , సందీప్ , రాజశేఖర్ , ఈశ్వర్ , హరికుమార్ , షట్రక్ బాబు , రాజేందర్ , ఇక్బాల్ , శ్రీను , మురళి , తిరుపతి ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.లి

# విజయనగరం 41 వడివిజన్ లో'సుపరి పాలన లో తొలిఅడుగు

విజయనగరం :జులై 18::ఎల్లో సింగం న్యూస్ సుపరి పాలన లో తొలి అడుగు "లో భాగంగా ఈరోజు (05 తేది )అనగా మంగళవారం నాడు మన 41 వడివిజన్ బజార్ వీధి లో ఇంటింటికి వెళ్లి, సంవత్సరం కాలంలో మన ప్రభుత్వం వచ్చి చేసిన అభివృద్ధి కార్యక్రమలను ప్రజలుకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డివిజన్ ఇంచార్జ్ శ్రీమతి అనురాధ (బేగం ), క్లస్టర్ ఇంచార్జ్ షేక్ మస్తాన్ వలీ (మను ) డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు %ూ% .మణికంఠ రాజు, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు హాజరువ్వడం జరిగింది.





# విడవలూరు బిట్ - 1 ఎంపిటిసి స్థానాన్ని

## కైవసం చేసుకున్న తెలుగుదేశం పార్టీ

**- విడలూరు బిట్ - 1ఎంపీటీసీ ఎన్నిక ఏకగ్రీవం**

**- టిడిపికి చెందిన చలమచర్ల కామేశ్వరమ్మ ఏకగ్రీవ ఎన్నిక.**



విడవలూరు బిట్ - 1 ఎంపీటీసీగా తెలుగుదేశం పార్టీకి చెందిన చలంచర్ల కామేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏడాది క్రితం ఎంపీటీసీ భవానమ్మ మృతితో విడవలూరు బిట్ - 1 ఎంపీటీసీ నిర్వహించిన ఉప ఎన్నికలో ఓటమి తప్పదని ప్రతిపక్ష వైసిపి అభ్యర్థిని ప్రకటించలేదు. తెలుగుదేశం పార్టీకి చెందిన చలంచర్ల కామేశ్వరమ్మ తో పాటు మరో ఇండిపెండెంట్ అభ్యర్థి ని కూడా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ ఉపసంహరణ సమయానికి ఇండిపెండెంట్ అభ్యర్థిని నామినేషన్ ఉపసంహరించు కోవడంతో రిటర్నింగ్ అధికారులు బి మోహన్ రావు, సూర్య కుమారులు కామేశ్వరమ్మ ఏకగ్రీవ ఎన్నికను ధృవీకరిస్తూ డిక్లరేషన్ ఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసిగా ఎన్నికైన చలంచర్ల కామేశ్వరమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి నాయకత్వంలో విడవలూరు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు కృషి చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా విడవలూరు బిట్ - 1 ఎంపీటీసీగా ఎన్నికైన చలంచర్ల కామేశ్వరమ్మకు స్థానిక టిడిపి నాయకులు సత్యం రెడ్డి, మాతూరు శ్రీనివాసులురెడ్డి మరియు బెజవాడ గోవర్ధన్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

## ఇందుకూరుపేట లో డోర్ టు డోర్ క్యాంపెయిన్

## మండల అధ్యక్షులు కారం రామన్న దొర



దేవపట్నం ఆగస్టు 5 (ఏల్లో సింగం ప్రతినిధి):
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలంలో మండల పార్టీ అధ్యక్షుడు కారం రామన్న దొర,ప్రధాన కార్యదర్శి అయినాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక రకములైన సంక్షేమ పథకాలు గురించి వివరించడం జరిగింది.భారతీయ జనతా పార్టీ దేవిపట్నం మండల అధ్యక్షులు కారం రామన్న దొర ప్రధాన కార్యదర్శి అయినాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు సంకేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కారం రామన్న దొర మాట్లాడుతూ ప్రజలకు అన్ని రంగాలలోని అభివృద్ధి చెందే విధంగా ఈ సంక్షేమ పథకాలు ఉన్నాయని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంకు(%జజుూ%) కాలచేర్ల పాపారావు, మిర్తివాడ వెంకటరమణ, కామాక్షి, వెంకటలక్ష్మి, గొర్లె నారాయణ, అయినాల సత్యనారాయణ, సూరి వెంకటేశ్వరరావు, ప్రసాదు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో వివిధ వ్యాధులతో వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి

## ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలి

# రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం



దేవీపట్నం ఆగస్టు 5(ఎల్లో సింగం ప్రతినిధి)
:మంగళవారం దేవీపట్నం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. ముందుగా ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది ఎంతమంది క్షేత్రస్థాయి అధికారులు సిబ్బంది ఉన్నది ముందుగా ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ వివిధ వ్యాధులకు సంబంధించిన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టుకొని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. వైద్యాధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది, ఎంతమంది బాలింతలు ఉన్నది ఆయన తెలుసుకున్నారు. మలేరియా ప్రభలకుండా ఎక్కడికక్కడ మలేరియా మందులు అందుబాటులో పెట్టుకోవాలని ఆయన అన్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది రోగులు ప్రస్తుతం ఈ ఆస్పత్రిలో ఉన్నది ఆయన అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అటెండెన్స్ రిజిస్టర్ ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు.

## స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని , వామపక్ష ప్రజా

## వేదిక ఆద్వర్యంలో. ఊరేగింపు ధర్నా





రంపచోడవరం ఆగస్టు 5 (ఏల్లో సింగం ప్రతినిధి):
కరెంట్ బిల్లులలో ట్రూ అఫ్ చార్జీలపేరుతోవసూల్ చేస్తున్న అదనపు బారాలను రద్దు చేయాలని,స్మార్ట్ మీటర్లు బిగింపు రద్దు చేయాలని, విద్యుత్ రంగంలో స్వదేశీ, విదేశీ కార్పొరేట్ల కు లాభాలు చేకూర్చి,ప్రజలపై భారాలు మోపే సంస్కరణలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కేంద్రాలలో ధర్నాలు, ఆందోళనలు , నిరసనా కార్యక్రమాలు చేయవాల్సింది గా వామపక్ష ప్రజావేధిక పిలుపు లో భాగంగా,ఏజెన్సీ గిరిజన సంఘం,రైతుకూలీ సంఘం (ఆం,ప్ర) , అఖిల భారత రైతుకూలీ సంఘం,సి. పి.ఐ. (ఎం)పార్టీ, %జూ.శీ.ష% ల నాయకత్వం లో ఈరోజు రంపచోడవరం లో ఫారెస్ట్ టాణ నుండి అంబేద్కర్ బొమ్మ సెంటర్ %×..న.ఖ% మీదగా విద్యుత్ స్టేషన్ వరకు ఎర్ర జండాలు తో ఊరేగింపు నిర్వహించారుమధ్యలో అంబేద్కర్ బొమ్మ సెంటర్లో మానవహారం నిర్వహించి నినాదాలు చేశారు ఊరేగింపు అనంతరం విద్యుత్ స్టేషన్ దగ్గర ధర్నా చేపట్టారుఅనంతరం విద్యుత్. ఇ. ఇ అందుబాటులో లేకపోవడం వల్ల ఎ.డి. ఇ కి మెమో రాండం అందచేసారు. ఈ కార్యక్రమంలో కుంజ దూలయ్య అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి, తాటి బిలబ్బాయి ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి,వంజాం జోగారావు రైతుకూలీ విద్యుత్ స్టేషన్ దగ్గర ధర్నా చేపట్టారుఅనంతరం విద్యుత్. ఇ. ఇ అందుబాటులో లేకపోవడం వల్ల ఎ.డి. ఇ కి మెమో రాండం అందచేసారు. ఈ కార్యక్రమంలో కుంజ దూలయ్య అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి, తాటి బిలబ్బాయి ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి,వంజాం జోగారావు రైతుకూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహాయ కార్యదర్శి,మట్ల వాణ్ణి శ్రీ సిపిఎం జిల్లా నాయకురాలు ,%జవ్శ్రీఖ% సత్యనారాయణ ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు,పోలిన వెంకటకృష్ణ రైతుకూలీ సంఘం (ఆంధ్ర ప్రదేశ్) జిల్లా నాయకులు ,పీ .లచ్చిరెడ్డి %ఖ.×.న.ఎ.ం% జిల్లా నాయకులు పీ.అనసూయ %జూ.శీ.ష% నాయకురాలు, కే బాలు రెడ్డి%ఖ.×.న.ఎ.ం% నాయకులు వేట్ల శ్రీరాములు ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా నాయకులు, ఐ రమణ, తదితరులు పాల్గొని నాయకత్వం వహించారు

## దామన పల్లి ఆశ్రమ జూనియర్ కళాశాలలో తక్షణమే లెక్చరర్స్ ను నియమించాలి

# ఏపీ ఆదివాసీ జేఏసీ డిమాండ్



దేవీపట్నం ఆగస్టు 5 (ఎల్లో సింగం ప్రతినిధి):
అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండల పరిధిలోని దామన పల్లి (ముసుళ్ళ కుంట) ఆశ్రమ జూనియర్ కళాశాలలో తక్షణమే లెక్చరర్స్ ను నియమించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కంగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కంగల శ్రీనివాసు మాట్లాడుతూ...దామన పల్లి ఆశ్రమ జూనియర్ కళాశాల బాలికలులో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ మరియు సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు మొత్తం 62 మంది ఎంపీసీ,బైపిసి చదువుతున్న విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యి రెండు నెలలు కావస్తున్నా నేటికీ లెక్చరర్స్ ను నియమించలేదన్నారు.జూనియర్ కళాశాలలో కష్టతరమైన గ్రూప్ లలో ఎంపీసీ,బై,పి,సి చదువుతున్న విద్యార్థులకు లెక్షరర్స్ నియమించక పోవడంతో విద్యార్థినుల భవిష్యత్ అగమ్యగోచరంగా ఉందన్నారు.ఇప్పటికైనా రంపచోడవరం ఐటీడీఏ పీవో వారు,జిల్లా కలెక్టర్ వారు తక్షణమే స్పందించి ఆశ్రమ జూనియర్ కళాశాలలో లెక్చరర్స్ ను నియమించి విద్యార్థినులు భవిష్యత్ ను కాపాడాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు తెల్లం శేఖర్,యలగాడ నాగేశ్వరావు,పొడియం పండు దొర,డి.కనక దుర్గ,తుర్రం జగదీష్ దొర మొదలైన వారు పాల్గొన్నారు.

## నిఘా నేత్రాలు నిద్రపాయే..

## దొంగల ఆచూకీ దొరకకపా



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 5 (ఎల్లో సింగం ప్రతినిధి :
రామవరం, అధికారుల నిర్లక్షం దొంగలకు వరంగా మారింది. బాధితులు మాత్రం లబోదిబోమని ఏడ్చే పరిస్థితి దాపురించింది. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా ఉంది సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని ప్రాంతాల్లో పరిస్థితి. అప్పటి సీఐ బత్తుల సత్యనారాయణ ప్రజల భాగస్వామ్యంతో సుమారు రూ.12 లక్షల వ్యయంతో టూటౌన్ పరిధిలోని రామవరం, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, ధన్బాద్, రుద్రంపూర్, గౌతమ్ పూర్, పెనగడప, రాంపురం పంచాయతీలో 64 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కానీ అవి క్రమంగా పని చేయ కుండాపోయి కేవలం అలంకా రప్రాయంగా మాత్రమే మిగిలిపోయాయి.. రామవరం, ఆగస్టు 05 : అధికారుల నిర్లక్షం దొంగలకు వరంగా మారింది. బాధితులు మాత్రం లబోదిబోమని ఏడ్చే పరిస్థితి దాపురించింది. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా ఉంది సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని ప్రాంతాల్లో పరిస్థితి. అప్పటి సీఐ బత్తుల సత్యనారాయణ ప్రజల భాగస్వామ్యంతో సుమారు రూ.12 లక్షల వ్యయంతో టూటౌన్ పరిధిలోని రామవరం, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, ధన్బాద్, రుద్రంపూర్, గౌతమ్ పూర్, పెనగడప, రాంపురం పంచాయతీలో 64 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కానీ అవి క్రమంగా పని చేయకుండా పోయి కేవలం అలంకా రప్రాయంగా మాత్రమే మిగిలిపోయాయి..

## చల్లపల్లిలో 67, 68 వ బూత్ నందు “ సుపరిపాలనలో తొలిఅడుగు”





**చల్లపల్లి ఆగస్టు 5ఎల్లో సింగం న్యూస్ :**
చల్లపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విస్తృతంగా జరుగుతున్నది. మంగళవారం స్థానిక నారాయణ రావు నగర్ 67, 68 వ బూత్ పరిధిలో టిడిపి నేతలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పనితీరు తెలుసుకున్నారు. సంక్షేమ కార్యక్రమాల గురించి, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా వినియోగించవలసిందిగా ప్రజలను కోరినారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా వినియోగించవలసిందిగా ప్రజలను కోరినారు.. .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైడి పాముల కృష్ణకుమారి. కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు, క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల. శివ, ఎంపీటీసీ సభ్యురాలు పైడిపాముల స్వప్న, కో ఆప్షన్ నెంబర్ షేక్ నబి గోరి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ ఇబ్రహీం, యూనిట్ ఇంచార్జ్ పటాన్ జిలాని, బూత్ ఇన్చార్జులు అనగాని. నాగేశ్వరరావు, బాజిత్ ఖాన్ , లాయర్ కొడాలి మురళి, డ్వాక్రా ఎగ్జిక్యూటివ్ బావిశెట్టి కనకదుర్గ , మేడికొండ రవిబాబు, శామీర్పేట చాణిక్య, దిల్షా నజరానా తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు రావెళ్ల ఫౌండేషన్ అండగా నిలుస్తోంది
## డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్



**చల్లపల్లి: ఆగస్టు :5 బీఎల్లో సింగం న్యూస్**
పేద విద్యార్థులకు రావెళ్ల ఫౌండేషన్ అండగా నిలుస్తున్నట్లు చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్ తెలిపారు. మంగళవారం చల్లపల్లిలో ఆముదార్లంక గ్రామానికి చెందిన పేద విద్యార్థి వేములపల్లి వంశీ విద్యాభ్యాసం కోసం రావెళ్ళ ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అతని తల్లి నాగమల్లేశ్వరికి దిలీప్ కుమార్ చేతులమీదుగా అందించారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరీ, బీసీ నాయకులు జన్ను నాంచారయ్య, బోలెం సాయిబాబు, పఠాన్ జిలాని పాల్గొన్నారు.

# గద్దర్-జహీరుద్దీన్ అలీ ఖాన్ 2వ వర్ధంతి సభ


## ప్రజాయుద్ధానికి స్మరణార్హ ఘనత




**గద్దర్ జీవితం:** మార్క్సిస్టు నుండి అంబేద్కర్ వైపు మార్పు
తెలుగు నేలపై వెలిగిన ప్రజాస్వామ్య కళాకారుడు, తత్వవేత్త గద్దర్
అన్నాబావు సాతే గురువుగా, మానవత్వ వాదుల సంకల్పం
గద్దర్ యుద్ధానికి కమ్యూనిజం కాదు, అంబేద్కరిజం తాత్పర్యం
బౌద్ధం స్వీకరించి, పంచశీల జెండా చేత మరణించిన ప్రజాస్వామ్య యోధుడునేడు గద్దర్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో పాటల ప్రవక్త, ప్రజాయుద్ధ నౌక గద్దర్ మరియు సియాసత్ ఉర్దూ పత్రిక సంపాదకులు జహీరుద్దీన్ అలీ ఖాన్ 2వ వర్ధంతి సభ విజయవంతంగా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి గద్దర్ అభిమానుల సంఘం అధ్యక్షులు సి.యల్.యాదగిరి ప్రధాన ఆహ్వానులు.

తన జీవితం మార్క్సిస్టు సిద్ధాంతాల నుండి ఆంధ్రప్రదేశ్ ప్రజాసామాజిక మహనీయుల్కెన అంబేద్కర్ వైపు పరివర్తనగా చెప్పవచ్చు. మాదిగ జాతికి చెందిన ప్రపంచ స్థాయి కళాకారుడు అన్నాబావు సాతేతో గద్దర్ తన ఆధ్యాత్మిక గురువును అవగాహన చేసుకున్నారు. ఇద్దరూ సమాజంపై, మానవత్వంపై విశేషంగా కృషిచేసిన గొప్ప తత్వవేత్తలు.
గద్దర్ అంటే 'తిరుగుబాటు దారుడు' అని అర్థం. తన జీవితాన్ని పీడితుల పక్షాన సమర్పించి, ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసి, చివరకు బౌద్ధమతం స్వీకరించారు. ఎర్ర జెండా చేతభూమిపై గద్దర్ చివరి సంస్కారాలు బౌద్ధ సాంప్రదాయ ప్రకారం, ఐదు రంగుల పంచశీల జెండా చేత దరించారు.

## అంగన్వాడీ లలో నాసిరకం గుడ్ల పంపిణీ మీద వచ్చిన వార్తలు అవాస్తవం..
## నందిగామ నియోజకవర్గ అధికారి భార్గవి

2 వ తారీకు ఏపీ శాసనసభ న్యూస్ పేరుతో వాట్సాప్ గ్రూపుల్లో కంచికచర్ల ,వీరులపాడు మండలాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో నాసిరకం గుడ్ల పంపిణీ జరుగుతుందని వార్తలు రావడంతో విచారణ చేపట్టిన అధికారిణి లక్ష్మీ భార్గవి.. నియోజకవర్గంలో గుడ్లు సరఫరా చేసే వారికి చెందిన గోడౌన్ ను మరియు గుడ్ల అట్టల బరువును పరిశీలించారు..అనంతరం ఆమె మాట్లాడుతూ గుడ్ల నాణ్యత లో కానీ సరఫరా చేసే సమయంలో కానీ ఎటువంటి లోపాలు లేవని.. సమయానికి సరఫరా చేస్తున్నారని. అలాగే లబ్ధిదారులను కూడా విచారణ చేయడం జరిగిందని వారు కూడా సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు.. నియోజకవర్గానికి మొత్తం గుడ్లు సరఫరా చేసే గుత్తేదారుడు తో కూడా మాట్లాడడం జరిగిందని గుడ్ల సరఫరా లో రాజీ పడే ప్రసక్తి లేదని అన్నారు.కేవలం గుడ్లు కాదు బాలమృతం , చిక్కి ఇలా బాలింతలకు , గర్భిణి స్త్రీ లకు ఇచ్చే వాటిలో నాణ్యత ,సమయ పాలన పాటించే విధంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు

# దేవిపట్నంలో నూతన ది న్యూ ప్రెస్ క్లబ్ ఏర్పాటు

## గౌరవ అధ్యక్షులుగా ఎల్లో సింగం ప్రతినిధి కేశవరపు చంద్రకుమార్(పండు)





**దేవిపట్నం ఆగస్టు 5 (ఏల్లో సింగం ప్రతినిధి):**
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలం నూతన ప్రెస్ క్లబ్ 22 మందితో ఏర్పాటు చేయడం జరిగింది... సభ్యుల కోరిక మేరకు ఎన్నికలు నిర్వహించగా కేశవరపు చంద్రకుమార్ (పండు)ని గౌరవ అధ్యక్షులుగా,సి సి సి విలేకరి కల్లూరి సూర్య ప్రకాష్ ని ప్రెసిడెంట్ గా, స్వాతంత్ర విలేఖరి చిర్రా చిట్టి బాబుని సెక్రటరీగా,10 టీవీ విలేకరి మానెం ఫణిమోహన్ ని కోశాధికారిగా సభ్యులందరూ ఎన్నుకోవడం జరిగింది.వీరు మాట్లాడుతూ అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ఫోర్త్ ఎస్టేట్ ని మరింత బలపరచడానికి మరియు ప్రెస్ క్లబ్ అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ఫోర్త్ ఎస్టేట్ ని మరింత బలపరచడానికి మరియు ప్రెస్ క్లబ్ ఉన్నతంగా అభివృద్ధి చెందే విధంగా పనిచేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.. కార్యక్రమంలో తూర్పు ఉదయం విలేకరు గోళ్ళ చంటిబాబు, 99 టీవీ వానపల్లి నాగేశ్వరరావు, సిక్స్ టీవీ మరియు పెన్ పవర్ విలేకరి జల్లేపల్లి సత్య శేఖర్, తెలంగాణ వాణి విలేకరి చక్రవర్తి, కోస్తాలీడర్ విలేకరి రాజా రాంబాబు, క్విక్ టుడే విలేకర్ కొత్తపల్లి రాంబాబు, ప్రజా ప్రతిభ విలేకరి మన్నేపల్లి కనకం, వార్తా విలేకరి బుడ్డిగ శ్రీను, గళం విలేకరి కాళ్ల సత్యం రాజు, వెలుగు విలేకరి జాజుల సత్తిబాబు, కానుక విలేకరి దబ్బా నాని, ప్రజాశక్తి విలేకరి కట్టుమురు వీరబాబు, మీ వార్త విలేకరి మనోజ్, తదితరులు పాల్గొన్నారు..

## జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తపసి మురళి రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు



**తిరుపతి ఆగస్టు 5/ఎల్లో సింగం**
మన తిరుపతి ప్రెస్ క్లబ్ లో స్థానికంగా ఉన్న రిపోర్టర్ గా చేస్తున్న విజయ్ కుమార్ కి మన తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకుడు మురళి రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జన్మదిన వేడుకలు కేక్ కటింగ్ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రేమ సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి,ముని రాజు,రమేష్ ,అవంతిక ,రవి, హేమ కుమార్, గురు మూర్తి , నాగరాజు, ప్రేమ, ఉష, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# అన్నదాతలు మురిసేలా...ఆనందంగా సాగేలా

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ..నేతృత్వాన రైతుల ప్రయోజనాలకు పలు కార్యక్రమాల అమలు
- రైతు క్షేమమే తమ ధ్యేయమని.. దేశాన్ని ముందుకు నడిపే అన్నదాతకు అండగా ఉండడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- రైతులు సాంకేతికతను అందిపుచ్చుకు నేలా అవగాహ కార్యక్రమాలు ... సాగు కర్చును తగ్గించేందకు రాయితీతో డ్రోన్లను పంపిణీ
- రైతులను పట్టించుకోని వైకాపా ప్రభుత్వం
- ఇప్పటికే సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు పంపిణీ.. అలానే వ్యవసాయ ఆధారిత రంగాలకూ ఊతం
- సబ్బిడీపై డ్రిప్ ఇరిగేషన్ కు చేయూత, గతంలో డ్రిప్ ఇరిగేషన్ పై అస్సలు శ్రద్ధే లేని వైనం
- పెట్టుబడి సాయం రూపంలో ఈ సీజన కు సంబంధించి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఆర్థిక ఊతం
- సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి.. ప్రతి ఎకరానికీ నీళ్లు అందేవిధంగా ఏర్పాట్లు



రైతు సంక్షేమమే ధ్యేయం అని, ఆ రోజు నుంచి ఈ రోజు వరకూ తమ ప్రథమ ప్రాధాన్యం రైతాంగానికే అని మంత్రి అచ్చెన్నాయుడు చెబుతున్నారు. ఆయన మాటలకు అనుగుణంగా జిల్లాలో రైతులను ఆదుకునేందుకు,. వారికి నైతిక, ఆర్థిక మద్దతు ఇచ్చేందుకు మంత్రి అచ్చెన్న చేపడుతున్న పనులు, అమలు చేస్తున్న ప్రణాళికలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. దేశాన్ని ముందుకు నడిపే అన్నదాతకు అండగా ఉంటూనే, కేంద్రం., రాష్ట్ర ప్రభుత్వాల సహకారం దక్కే విధంగా ముఖ్యంగా పంట పండాక వారికి ఒక గిట్టుబాటు ధర దక్కే విధంగా అచ్చెన్నాయుడు చర్యలు తీసుకుంటున్నారు. ప్రకృతి వ్యవసాయానికి సరైన రీతిలో ప్రోత్సాహం అందిస్తున్నారు. అలానే ఉద్యానవన పంటలకు సైతం ప్రోత్సాహం అందిస్తున్నారు. వ్యవసాయం రంగంలో ఆధునిక సాంకేతికతను అందుకుని సంబంధిత రంగంలో ఫలితాలు అందుకునే విధంగా డ్రోన్లను సైతం అందిస్తున్నారు.

***అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ సత్ఫలితాలు***

వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తన శాఖ పరిధిలో అన్నదాతలకు మరింత మేలు చేసేందుకు అహరహం శ్రమిస్తున్నారు. ముఖ్యంగా రైతాంగంలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు, వారికి ఆర్థిక సాయం చేసేందుకు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల పరంగా అందే రాయితీలూ, ఇతర ప్రయోజనాలూ దక్కేందుకు ఆయన చొరవ చూపిస్తుండడంతో రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే పెట్టుబడి సాయం పేరిట ఏడు వేల రూపాయలు (కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందించే మొత్తం)అందించారు. అలానే ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఎక్కడా ఏ రైతుకూ ఏ ఇబ్బందీ లేకుండా సబ్సిడీలపై విత్తనాలు మరియు ఎరువులు అందిస్తున్నారు. గతంలో ఈ రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆ రోజు సాగు నీటి రంగానికి కానీ వ్యవసాయ రంగానికి కానీ ఎటువంటి సాయం అందించిన దాఖలాలు లేవు. అలానే పంట పండినా గిట్టుబాటు అవ్వక రైతులకు కన్నీళ్లే మిగిలేవి. కానీ అచ్చెన్న సారథ్యంతో ఉన్న వ్యవసాయ శాఖ ఇవాళ ఇందుకు భిన్నంగా పనిచేస్తూ ఉంది.

***అన్ని విధాలా భరోసా ఇస్తూ..ఆత్మస్థైర్యం పెంపొందిస్తూ..***

ముఖ్యంగా నేల సారం గుర్తించే భూ సార పరీక్షలు, అలానే ప్రకృతి వ్యవసాయంతో మంచి ఫలితాలు అందుకునే విధంగా చర్యలు తీసుకుంటూ ఉన్నారు. ముఖ్యంగా రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సహజ అయిన పద్ధతులలో వ్యవసాయం చేసి దిగుబడులు దక్కించుకునే విధంగా రైతులను ప్రోత్సహిస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఉద్యానవన పంటల సాగు మంచి ఆదాయాలను ఇస్తున్నది. ఈ దిశగా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. కొన్నింట ధరలు పడిపోయిన సందర్భాలలో మంత్రి అచ్చెన్న చొరవ చూపి తనదైన స్థాయిలో మిగతా అధికారులను సమన్వయ పరిచి,. వ్యాపార వర్గాలతో మాట్లాడి రైతులకు భరోసా ఇస్తున్నారు. 90% రాయితీతో పశువుల షెడ్ల నిర్మాణానికి సాయం అందిస్తున్నారు. నేల సారాన్ని పెంపొందించే సూక్ష్మ పోషకాలను అందిస్తున్నారు. 50% రాయితీతో వ్యవసాయ యంత్రాలు పంపిణీ చేశారు. అలానే ధాన్యం కొనుగోళ్ల విషయమై గతంలో కన్నా భిన్నంగా ఈ సారి పారదర్శకంగా వ్యవహరించి సంబంధిత రైతాంగంలో ఆనందం నింపారు. ఒకప్పుడు అంటే వైకాపా ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణకు పెద్దగా నిధులు కేటాయించిన వైనం లేదు. కానీ మంత్రి అచ్చెన్న చొరవతో ఈ సారి నిధుల కేటాయింపు జరిగింది. అలానే రైతాంగానికి ఊతం ఇచ్చేందుకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు ఇచ్చిన వైనం క్షేత్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంటోంది.

***సాగునీటి రంగంలో జలకళలు సుజలాం సుఫలాం***

ముఖ్యంగా ధరల స్థిరీకరణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న చర్యలకు, మంత్రి అచ్చెన్న చొరవ తోడవడంతో సత్ఫలితాలు వస్తున్నాయి. ఒకప్పుడు సాగునీటి రంగంపై ఏ రోజూ ఏ సందర్భంలో కూడా వైకాపా ప్రభుత్వం శ్రద్ధ తీసుకునేది కాదు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడం కీలక వ్యవసాయ శాఖ దక్కడంతో మన శ్రీకాకుళం జిల్లాలో చిన్న చిన్న ఎత్తిపోతల పథకాల నిర్వహణకు సైతం నిధులను విడుదల చేయడంతో ఇప్పుడంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అచ్చెన్న సారథ్యాన ఆక్వా రంగానికి కూడా సరైన ఊతం లభిస్తుంది. సంబంధిత రైతులకు సబ్సిడీలపై పరికరాలు, యంత్రాలు అందుతున్నాయి. వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఆక్వా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారు అన్న అభియోగాలు ఉన్నాయి. అసలు ఆ రంగానికి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం అధికారం అందుకోవడం రైతలు కష్టాలు తెలిసిన నేతగా మంత్రి అచ్చెన్న ఉండడంతో ఇప్పుడీ రంగానికి కావాల్సినంతగా ప్రభుత్వ మద్దతు లభిస్తుండడం ఆనందదాయకం.

***సస్య కేదారం చెంత సంక్షేమ ఫలాలు***

గత ప్రభుత్వం పాలించిన ఐదేళ్లలో ఏ రోజూ సాగు రంగాన్ని పట్టించుకున్న దాఖాలు లేవు. కానీ ఈ రోజు ఆ గ్రహణం వీడింది.ఆ గ్రహం అడ్డు తొలగిపోయింది. మంచి రోజులు మంచి ప్రభుత్వం రూపంలో వచ్చేయి. వ్యవసాయమే తమ జీవనాధారంగా ఉన్న కుటుంబం నుంచి వచ్చినగౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు సారథ్యాన మంచి ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాలా పెట్టుబడి రూపంలోనూ దిగుబడి రూపంలో పంట కొనుగోలు రూపంలోనూ సాయం అంది సత్ఫలితాలు సిద్ధిస్తున్నాయి. దేశ ఆర్థిక ప్రగతిలో భాగం అయ్యేందుకు వ్యవసాయ రంగానికి తగు ప్రాధాన్యం కల్పిస్తోంది కూటమి ప్రభుత్వం ఇందుకు చేపడుతున్న చర్యలు ముఖ్యంగా పెట్టుబడి సాయం రూపంలోనూ అలానే సబ్సిడీపై విత్తనాలు ఎరువులు అందిస్తున్న పద్ధతులలోనూ ఎక్కడా ఏ లోటూ లేకుండా చర్యలు చేపడుతుంది. సాగు రంగం బాగుంటే రైతు బాగుంటే దేశం బాగుంటుంది అన్న నినాదంతో పనిచేస్తుంది.

# గూడూరులో సూపరిపాలనకు శుభారంభం -సంక్షేమానికి మొదటి అడుగు"

- కోట మండలం గూడలి పంచాయతీలో ? 5 లక్షలతో రోడ్ ప్రారంభం
- సూపరిపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ
- పెద్దలందరికీ పింఛన్ -755 మంది లబ్ధిదారులకు నెల నెలా న్యాయం
- తల్లికి వందనం ద్వారా 656 మందికి ?85. 28 లక్షల సహాయం
- అన్నదాత సుఖీభవ కింద 278 మందికి ? 19.46 లక్షల మద్దతు
- వెలుగు గ్రూపులకు ?20 లక్షల చెక్కుల పంపిణీ మహిళా సాధికారతకు చైతన్యం
- మాటలకే కాదు, కార్యాచరణకే చిరునామా -సీఎం చంద్రబాబు
- గూడూరు ఎమ్మెల్యే డా. పాశిం సునీల్ స్పష్టం

గూడూరు, ఆగస్టు 19:ఎల్లో సింగం న్యూస్ : గూడూరు నియోజకవర్గం కోట మండలం గూడలి పంచాయతీలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం 19వ రోజు సందర్భంగా, ఎమ్మెల్యే డా. పాశిం సునీల్ కుమార్ పాల్గొని, రూ.5 లక్షలతో నిర్మించిన చంద్రశేఖరపురంలోని %జజ% రోడ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూపరిపాలన పాంప్లెట్‌ను ప్రజలకు అందిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరాలు అందించారు. పంచాయతీ స్థాయిలో ఇప్పటివరకు 755 మంది పింఛన్ లబ్ధిదారులకు న్యాయంగా పింఛన్ పంపిణీ జరుగుతోందని తెలిపారు.తల్లికి వందనం పథకం కింద 656 మందికి ?85.28 లక్షలు, అన్నదాత సుఖీభవ పథకం కింద 278 రైతులకు ?19.46 లక్షలు విడుదల చేసినట్టు ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే వెలుగు శాఖ ద్వారా మహిళా గ్రూపులకు రూ.20 లక్షల చెక్కులు అందజేయడం ద్వారా మహిళా సాధికారతకు



బలమిచ్చామన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, "గత ప్రభుత్వం మాటలకే పరిమితమైతే, ఈ ప్రభుత్వం హామీలను నిజం చేసేందుకు కార్యాచరణలో నిమగ్నమై ఉంది. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి వేగంగా సాగుతోంది" అని పేర్కొన్నారు.సూపరిపాలన కార్యక్రమం ప్రజలకు నేరుగా సహాయం అందించడంతో పాటు గ్రామాభివృద్ధికి తోడ్పడుతున్నట్లు అన్నారు. ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి, సమగ్ర అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన పేర్కొన్నారు.

# ఎరువుల సరఫరా పెరిగేలా ప్రణాళిక రూపొందించాలి

- సొసైటీలు, మార్క్ ఫెడ్ లకు ఎరువుల సరఫరా ఆలస్యం అవ్వకూడదు
- వ్యవసాయ అధికారులను ఆదేశించిన వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ఎరువుల కోసం సహాకార సంస్థల వైపే రైతులు మొగ్గు చూపుతున్నారు
- పనికట్టుకుని కూటమి ప్రభుత్వంపై వైసీపీ తప్పుడు ప్రచారాలు చేస్తుందని మండిపాటు
- రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల వినియోగంపై మంత్రి అచ్చెన్నాయుడు ఆరా



అమరావతి/ విజయవాడ, ఆగస్ట్ 05 : రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ కు అన్ని సహాకార సంస్థలలో, ప్రైవేట్ కంపెనీలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండాలని, కొరత సంభవించే అవకాశం ఉంటే ముందుగానే గ్రహించి ఎరువుల సరఫరా పెరిగేలా వ్యవసాయ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఎరువులు, వాటి సరఫరా, కొన్ని ప్రాంతాలలో యూరియా సరఫరాపై అందుతున్న సమాచారం పై మంగళవారం విజయవాడలో వ్యవసాయ అధికారులు, జిల్లా కలెక్టర్లతో మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ రైతు ఎరువుల కోసం ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సహాకార సంస్థను అధికారులు పర్యవేక్షిస్తూ, అందరికి ఎరువులు అందుతున్నాయా లేదా అని తనిఖీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా ముందు చూపుతో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తో సంప్రదించి మిగిలిన రాష్ట్రాల కంటే ఎక్కువ పరిమాణంలో ఎరువులను రాష్ట్రానికి తెప్పించినా కూడా పలు ప్రాంతాలలో యూరియా సరఫరాపై పత్రికలలో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్న వార్తలు వస్తున్నాయన్న విషయాన్ని గ్రహించి వాటి కారణాల గురించి మంత్రి వాకబు చేశారు.

**ఎక్కువ మొత్తంలో ఎరువులు పంపిణీ**

శ్రీకాకులం జిల్లాలో ఎరువుల కొరత అంటూ వచ్చిన వార్తలపై కలెక్టర్ ను మంత్రి ప్రశ్నించగా వంశధార ప్రాజెక్టు లో ముందుగా నీటిని విడుదల చేయడం వల్ల విస్తీర్ణం పెరిగిందని, జిల్లాకు 12000 మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరం ఉందని అందుకు గాను 18000 మెట్రిక్ టన్నుల ఎరువులు (9000 సొసైటీలుం 9000 ప్రైవేట్ కంపెనీలకు) అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మంత్రికి వివరించారు. రైతులు ప్రైవేట్ డీలర్ల వద్ద ఎరువులు కొనటానికి విముఖత చూపిస్తున్నారని , వారు గ్రామంలో ఉన్న రైతు సేవాకేంద్రాలకు ఎరువులు అందించాలని కోరుతున్నారని తెలిపారు. గతంలో ఎరువుల తక్కువ అవసరం ఉన్న ఆర్ ఎస్ కే (%=ాఖ%) లకు ఎక్కువ మొత్తంలో ఎరువులు పంపిణీ చేశారని తెలిపారు. ప్రభుత్వ కోట 50 శాతం ఎరువులు మన్యం, విజయనగరం జిల్లాల సొసైటీలు, ఆర్ ఎస్ కే (%=ాఖ%) లకు వెళ్తున్నాయని, శ్రీకాకుళం జిల్లాకు ప్రైవేట్ డీలర్ లకు వెళ్తున్నాయని తెలిపారు. ప్రైవేట్ డీలర్ల వద్ద వీఆర్ఓ (%ఎ=ా%) ల పర్యవేక్షణలో అమ్మిస్తున్నామని తెలిపారు. నంద్యాల, అవనిగడ్డ కు సంబంధించి వచ్చిన వార్తలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చిన్న చిన్న విషయాలను కొండంతలుగా ప్రచారం చేసి కొంత మంది ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలని చూస్తున్నారని, వారికి అవకాశం ఇవ్వకూడదు కలెక్టర్లకు మంత్రి సూచించారు. జూలై, ఆగస్ట్ నెలలకు సంబంధించి రాష్ట్రానికి రావల్సిన బకాయి ఎరువులను వెంటనే రాష్ట్రానికి పంపాలని కేంద్రాన్ని కోరడం జరిగిందని వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు మంత్రికి వివరించారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తో మాట్లాడి త్వరితగతిన యూరియాను రాష్ట్రానికి వచ్చేలా చొరవ చూపుతామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

**ఎరువుల సరఫరాపై తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు**

రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల కొరత అంటూ కొన్ని పత్రికలు, వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను రైతులు నమ్మొద్దని మంత్రి తెలిపారు. 2025 ఖరీఫ్ సీజన్ కు రాష్ట్రంలో 16.76 లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులను (యూరియా- 6.22 లక్ష టన్నులుబీ డి.ఏ.పి - 2.60 లక్ష టన్నులుబీ ఎం.ఓ.పి %-% 0.70 లక్ష టన్నులుబీ యస్ యస్ పి %-% 0.94 లక్ష టన్నులుబీ కాంప్లెక్స్ లు %-% 6.30 లక్ష టన్నులు) పంపిణీకి కార్య చరణ ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 7.14 లక్ష మెట్రిక్ టన్నుల (యూరియా 2.98 లక్ష మెట్రిక్ ట న్నులు, డి.ఏ.పి - 0.46 లక్ష మెట్రిక్ టన్నులు, ఎం.ఓ.పి- 0. 65 లక్ష మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి - 0.45 లక్ష మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు- 2.59 లక్ష మెట్రిక్ టన్నులు) ప్రారంభ నిల్వలు అందుబాటులో ఉన్నాయని , ఏప్రిల్ నుండి ఆగస్ట్ 5వ తేదీ వరకు రాష్ట్రంలో 8.11 లక్ష మెట్రిక్ టన్నుల అవసరం (జూలై నెలవరకు) కాగా, 8.80 లక్ష మెట్రిక్ టన్నుల (యూరియా -2.91 లక్ష మెట్రిక్ టన్నులు, డి.ఏ.పి %-% 1.48 లక్ష మెట్రిక్ టన్నులు, ఎం. ఓ పి - 0.21 లక్ష మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి - 0.73 లక్ష మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు- 3.48 లక్ష మెట్రిక్ టన్నులు) ఎరువులు సరఫరా అయ్యాయని తెలిపారు . ఖరీఫ్ పంట కాలానికి 15.94 లక్ష మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులు (యూరియా- 5.89 లక్ష మెట్రిక్ టన్నులు, డి.ఏ.పి %-% 1.94 లక్ష మెట్రిక్ టన్నులు, ఎం. ఓ పి %-% 0.87 లక్ష మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి %-% 1.18 లక్ష మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు %-% 6.07 లక్ష మెట్రిక్ టన్నులు), రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు

**రైతాంగానికిఅందుబాటులో ఎరువులు**

ఏప్రిల్ నుండి ఆగస్ట్ 5వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మొత్తం 8.91 లక్ష మెట్రిక్ టన్నుల (యూరియా-3.77 లక్ష మెట్రిక్ టన్నులు, డి.ఏ.పి-1.06 లక్ష మెట్రిక్ టన్నులు, ఎం.ఓ.పి - 0.47 లక్ష మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి -0.62 లక్ష మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు %-% 2.98 లక్ష మెట్రిక్ టన్నులు) ఎరువుల విక్రయాలు జరిగాయని తెలిపారు. ఆగస్ట్ 5వ తేదీ నాటికి రాష్ట్రంలో మొత్తం 7.03 లక్ష మెట్రిక్ టన్నులను (యూరియా - 2.11 లక్ష మెట్రిక్ న్నులు, %ఆ%డి.ఏ.పి- 0.88 లక్ష మెట్రిక్ టన్నులు, ఎం. ఓ పి- 0.39 లక్ష మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి -0.56 లక్ష మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు %-% 3.09 లక్ష మెట్రిక్ టన్నులు), కో ఆపరేటివ్ సొసైటీలలో, ఆర్.ఎస్.కె లలో, మార్క్ ఫెడ్ గోదాములలో, రిటైల్/హెూల్ సేల్, మరియు కంపెనీ గోదాములలో ఎరువులును రైతాంగానికి అందుబాటులో ఉన్నాయని వివరించారు. మార్క్ ఫెడ్ మరియు కో ఆపరేటివ్ సొసైటీలలో 1.41 లక్ష మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులను అందుబాటులో ఉంచి, మిగిలిన ఖరీఫ్ సీజన్ కు అంతరాయం లేకుండా సరఫరా చేయటానికి పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటున్నామని ఎరువులను అందుబాటులో ఉంచి, మిగిలిన ఖరీఫ్ సీజన్ కు అంతరాయం లేకుండా సరఫరా చేయటానికి పూర్తి స్థాయి చర్యలు . పై ఎరువుల నిల్వలతో పాటుగా ఆగష్టు 2025 నెలకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 4.58 లక్ష మెట్రిక్ టన్నులు ఎరువులు భారత ప్రభుత్వం ద్వారా (యూరియా- 1.65 లక్ష మెట్రిక్ టన్నులు, డి.ఏ.పి- 0.72 లక్ష మెట్రిక్ టన్నులు, ఎం. ఓ పి -0.20 లక్ష మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు- 1.80 లక్ష మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి - 0.22 లక్ష మెట్రిక్ టన్నులు ) కేటాయించడం జరిగిందని వీటి సరఫరాను రాష్ట్ర ప్రభుత్వం నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నదన్నారు. రాష్ట్రం లో ఇప్పటివరకు ఎటువంటి యూరియా సరఫరాలో జాప్యం రాకుండా కో ఆపరేటివ్ సొసైటీలు, రైతు సేవ కేంద్రాలు మరియు ప్రైవేట్ దుకాణాల ద్వారా గ్రామములో రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. దేశీయంగా ఉన్న అన్ని ఎరువుల కర్మాగారాలు యూరియాను ఉత్పత్తి చేస్తున్నాయని, అలాగే విదేశాలనుండి కూడా అవసరమైన యూరియా దిగుమతులు చేస్తున్నామని తెలిపారు. మిగిలిన పంట కాలం లో కూడా యూరియా సరఫరాలలో ఎటువంటి ఇబ్బంది రాదని మంత్రి తెలియజేశారు. రాష్ట్రానికి ఆగష్టు నెలలో 1.65 లక్ష మెట్రిక్ టన్నులు యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు 16000 మెట్రిక్ టన్నులు జిల్లాలకు సరఫరా అయిందని, రాబోవు వారం రోజులలో మరో 27000 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరాకు తగిన చర్యలు చేపట్టామని తెలిపారు. నూతనంగా రూపొందించబడిన సాంకేతికంగా అభివృధి పరచిన నానో యూరియా , నానో డి ఏ పి ఎరువులను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఇవి సాంప్రదాయ ఎరువులకు అనుబంధంగా పంటల ఎదుగుదలలో తోడ్పడతాయని, నానో ఎరువులను ఉపయోగించు విధానంలో అనుకూలతను దృష్టిలో ఉంచుకుని వాడవలసిన మొత్తం పరిమాణంలో 25 శాతం మూలకాలను నానో ఎరువుల ద్వారా పంటలకి అందించొచ్చని అన్నారు. ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి , ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా , ఎరువులను మళ్లింపు చేసిన, ఎం ఆర్ పి ధరల కంటే ఎరువులను అధిక ధరలకు విక్రయించిన వారి లైసెన్స్ లు రద్దు చేసి, ఎరువుల నియంత్రణ చట్టం 1985, ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

**పనిగట్టుకుని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు**

కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని మంత్రి అన్నారు. తాము ఎంత మంచి ప్రజలకు చేస్తుంటే అందుకు భిన్నంగా మంచి ప్రభుత్వంపై పనిగట్టుకుని వైసీపీ ఆలీ బాబా 40 దొంగలు తప్పుడు ప్రచారాలను చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో 2023-24 సంవ్సర కాలంలో పీఏసీఎస్, ఆర్ ఎస్ కే ల ద్వారా 6 లక్షల 17 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేస్తే , కూటమి ప్రభుత్వ హయాంలో 2024-25 కాలంలో ఇదే పీఏసీఎస్, ఆర్ ఎస్ కే ల ద్వారా 6 లక్షల 99 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు అందచేశామని మంత్రి తెలిపారు. రైతులకు మేలు జరిగే విధంగా ప్రణాళికలు రూపొందించి ఎక్కువ మొత్తంలో ఎరువులను అందచేశామని, సరైన వివరాలు తెలుసుకుని వైసీపీ నేతలు మాట్లాడితే బాగుంటుందని హెచ్చరించారు. కాకీ లెక్కలు చెప్పి ఎన్నాళ్లు పబ్బం గడుపుకుంటారని మంత్రి అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్ కార్యక్రమంలో ప్రత్యేక వ్యవసాయ ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా సహకార అధికారులు, జిల్లా మార్క్ ఫెడ్ జనరల్ మేనేజర్లు ,ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు .

## దామన పల్లి ఆశ్రమ జూనియర్ కళాశాలలో తక్షణమే లెక్చరర్స్ ను నియమించాలి.ఏపీ ఆదివాసీ జేఏసీ డిమాండ్

దేవీపట్నం, ఆగస్టు 5.ఎల్లో సింగంప్రతినిధి

అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండల పరిధిలోని దామన పల్లి (ముసుళ్ళ కుంట) ఆశ్రమ జూనియర్ కళాశాలలో తక్షణమే లెక్చరర్స్ ను నియమించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కంగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కంగల శ్రీనివాసు మాట్లాడుతూ...దామన పల్లి ఆశ్రమ జూనియర్ కళాశాల బాలికలులో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ మరియు సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు మొత్తం 62 మంది ఎంపీసీ,బైపిసి చదువుతున్న విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యి రెండు



నెలలు కావస్తున్నా నేటికీ లెక్చరర్స్ ను నియమించలేదన్నారు.జూనియర్ కళాశాలలో కష్టతరమైన గ్రూప్ లలో ఎంపీసీ,బై,పి,సి చదువుతున్న విద్యార్థులకు లెక్షరర్స్ నియమించకపోవడంతో విద్యార్థినుల భవిష్యత్ అగమ్యగోచరంగా ఉందన్నారు.ఇప్పటికైనా రంపచోడవరం ఐటీడీఏ పీవో వారు,జిల్లా కలెక్టర్ వారు తక్షణమే స్పందించి ఆశ్రమ జూనియర్ కళాశాలలో లెక్చరర్స్ ను నియమించి విద్యార్థినులు భవిష్యత్ ను కాపాడాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు తెల్లం శేఖర్,యలగాడ నాగేశ్వరావు,పొడియం పండు దొర,డి.కనక దుర్గ,తుర్రం జగదీష్ దొర మొదలైన వారు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in